


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   మంగళవారం 06-06-2023   సంపుటి : 04   సంచిక : 244   పేజీలు : 8   వెల : రూ 3-00

# పారిశ్రామిక రంగ ప్రగతిలో ఎంఎస్ఎంఈలది కీలక పాత్ర: సీఎం జగన్



అమరావతి: గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్ ఒన్ స్థానంలో నిలుస్తున్నామని అధికారులు వెల్లడించగా, జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్ల వాటా కలిగి ఉందని, పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగిందని స్పష్టం చేశారు.2022 జనవరి – డిసెంబరు మధ్యకాలంలో రూ.45,217 పెట్టుబడులు వచ్చాయని వెల్లడించిన అధికారులు.. 2022–23లో రూ.1.6లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం జగన్ అధి?కారులకు కొన్ని సూచనలు చేశారు.

సీఎం వైఎస్ జగన్ కామెంట్స్‌పారిశ్రామిక రంగ ప్రగతిలో ఓటీఇలది కీలక పాత్రఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కూడా ఈ రంగంలోనే ఉన్నాయిఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం మార్గదర్శకంగా వ్యవహరించాలిప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న ఉత్పత్తులు ఏంటి? వాటి ఉత్పత్తిని సాధించడానికి ఓటీఇలకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం? ఉత్పత్తి అయిన వస్తువులకు అంతర్జాతీయంగా ప్రముఖ బహుళజాతి సంస్థలతో అనుసంధానం? ఈ మూడు అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి ఓటీఇలకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా చూడాలి

**విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో ఒప్పందాలు అమలుపై సీఎం.జగన్ సమీక్ష**
**శాఖల వారీగా కుదుర్చుకున్న ఒప్పందాలు, ప్రస్తుతం వాటి పరిస్థితులపై సమగ్ర సమీక్ష**
**అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చిన సీఎం జగన్**



పరిశ్రమల శాఖలో ఓటీఇఎంఎస్ఎంఈలకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలిఈ విభాగానికి ఒక కార్యదర్శిని కూడా నియమించాలిరాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలిఈ సమీక్షా సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్ కుమార్, టూరిజం సీఈవో కన్నబాబు, ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్.రమణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అర్జీలకే దిక్కులేనప్పుడు 'జగనన్నకు చెబుదాం' ఎందుకు?: అయ్యన్న పాత్రుడు



విశాఖ: విశాఖపట్నంలో భూములను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని, వాటికి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు.ఇప్పటి వరకు చేసిన అర్జీలకే దిక్కులేనప్పుడు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ఎందుకని నిలదీశారు. సిరిపురంలో వున్న క్రిస్టియన్ సంస్థకు చెందిన సీబీసీఎన్సీ భూముల్లో 18 వేల చదరపు గజాల స్థలంలో తవ్వకాలు ఎందుకు జరువుతున్నారని ప్రశ్నించారు."3,600 గజాల స్థలం సాంఘిక సంక్షేమ విభాగానికి ఇచ్చారు. అక్కడ వివరీతంగా తవ్వుతున్నారు. దేని కోసమని అడిగితే అధికారులు నవ్వుతూ సమాధానం దాట వేస్తున్నారు. 2006 సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశాను. ఆ విషయాన్ని లిఖితపూర్వకంగా సదరు అధికారులకు కూడా తెలిపాను. భూమి ఎవరిది?ఎవరు తవ్వకాలు చేస్తున్నారో చెప్పాలని కోరాను. స్థలం ఎవరిదో తెలియకుండా ప్రైవేటు వారికి అపార్టుమెంట్‌లు కట్టడానికి ఎలా అనుమతులు ఇచ్చారో తెలియాలి" అని అయ్యన్న పాత్రుడు అన్నారు. 30 రోజుల్లో సమాధానం రావాలని లేదంటే అప్లేట్ అథారిటీకి వెళ్తామని చెప్పారు. అప్పటికీ ఇవ్వకపోతే.. ఇదే అంశంపై హైకోర్టుకు కూడా వెళ్తామని హెచ్చరించారు.తెదేపా నేత ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి అమానుషమని అయ్యన్న పాత్రుడు మండిపడ్డారు. నేతల ఇళ్ల మీదకు వెళ్లి దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. "ప్రజాస్వామ్యంలో గొంతునొక్కే హక్కు ఎవరికీ లేదు. ప్రజలను దారుణంగా మోసం చేస్తుంటే ప్రశ్నించకూడదా? నా మీదే 14 కేసులు పెట్టారు.

# జగన్ కనుసన్నల్లో.. సజ్జల డైరెక్షన్‌లోనే దాడులు: దేవినేని ఉమ



నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే తెదేపా నేత ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం సబబా అని ప్రశ్నించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."ఇంకెంతమందిపై దాడి చేస్తారు? మీ కళ్లమంట చల్లారలేదా? ప్రజా సమస్యలపై పోరాడటమే తప్పా? ఇదేం సంస్కృతి? రాష్ట్రం ఎటు పోతుందో? సీఎం జగన్ ఆజ్ఞ లేనిదే ఇలాంటి దాడులు జరగవు. ప్రతిపక్ష నేతలతోపాటు తెదేపా కార్యాలయంపై దాడులు చేశారు. దాడుల కుట్రదారులెవరో బయటకు రావాలి. దీనికి మంత్రి కాకాణి, సీఎం బాధ్యత వహించాలి. జగన్ కనుసన్నల్లో.. సజ్జల డైరెక్షన్‌లోనే దాడులు జరుగుతున్నాయి. దాడులపై ఎస్పీ, డీఐజీ, డీజీపీ సమాధానం చెప్పాలి" అని దేవినేని డిమాండ్ చేశారు.తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డిపై ఆదివారం దుండగులు దాడికి యత్నించారు. నెల్లూరులో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 1.10 గంటల సమయంలో బీవీనగర్‌లో ఉన్న కిలారి వెంకటస్వామినాయుడు అపార్ట్‌మెంట్లోని తన కార్యాలయం నుంచి కిందికి దిగుతున్న ఆయనపై కొందరు యువకులు కర్రలతో దాడి చేసేందుకు యత్నించారు. అప్రమత్తమైన తెదేపా నాయకులు, ఆనం అనుచరులు వారిని ప్రతిఘటించారు. స్థానికుల కేకలతో అక్కడి నుంచి పరారయ్యారు. వారు తీసుకొచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు, కర్రలు అక్కడే వదిలి వెళ్లిపోయారు.

# హెటిరోకు భూ కేటాయింపులు

**రద్దు చేస్తూ తీర్పు ఇచ్చిన హైకోర్టు**

హైదరాబాద్,జూన్6 : రాజ్యసభ సభ్యుడు పార్థసారథి రెడ్డికి చెందిన సాయిసింధు ఫౌండేషన్‌కు భూ కేటాయింపును తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం కోసం సాయి సింధు ఫౌండేషన్‌కు ప్రభుత్వం భూమిని కేటాయించింది. సాయి సింధు ఫౌండేషన్‌కు ఖానామెట్ వద్ద 2018లో 15 ఎకరాల భూమిని కెసిఆర్ ప్రభుత్వం సర్కార్ కేటాయించింది. హెటిరో ఛైర్మన్ పార్థసారథి రెడ్డి సాయి సింధు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీగా ఉన్నారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ 2019లో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి.

# ఒడిషా రైలు ప్రమాద మృతుల్లో ఏపికి చెందిన వారు లేరు

**రైల్లో ప్రయాణించిన వారందరి వివరాలను గుర్తించాం**
**కేవలం 12మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు**
**వివరాలు వెల్లడించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్**





విశాఖపట్టణం,జూన్6 : ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనాస్థలికి వెళ్లి తెలుగువారిని కలిశామని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. అలాగే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం భువనేశ్వర్ సహా పలు ఆస్పత్రులకు పంపినట్లు వివరించారు. ఏపీకి చెందిన వారు కోరమాండల్ ఎక్స్ ప్రెస్ లో 309 మంది ఉన్నారని, అలాగే యశ్వంత్ పురా లో 33 మంది ఉండగా.. మొత్తంగా 342 మంది తెలుగు ప్రజలు ఉన్నట్లు గుర్తించారు. రైల్లో ప్రయాణించిన వారందరి వివరాలను గుర్తించామని.. ప్రమాదంలో ఏపీకి చెందిన 12 మందికి స్వల్ప గాయాలయనట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం విశాఖలో 8 మందికి చికిత్స అందించామని మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించిన శ్రీకాకుళంకు చెందిన గురుమూర్తి ఒక్కరే మృతి చెందారన్నారు. జనరల్ బోగీల్లో వెళ్లిన వారిలో ఇద్దరు విశాఖ, ఇద్దరు శ్రీకాకుళంకు చెందిన ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు తెలుసుకున్నామన్నారు. రైలు ప్రమాదంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 276 మంది మృతి చెందారని మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. చనిపోయిన వారిలో 89 మందిని ఇప్పటి వరకు గుర్తించారన్నారు. ఇంకా 187 మృతదేహాలు మార్చురీల్లో ఉన్నాయని.. వాటిని గుర్తించాల్సి ఉందని వివరించారు. ఏపీకి చెందిన ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఇంకా భువనేశ్వర్ లోనే ఉన్నారని.. సహాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలోని కంట్రోల్ రూంకు కాల్స్ ఏవీ రావడం లేదన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన అంబటి రాములు విజయవాడ నుంచి కోల్‌కతాకు వెళ్లారని మన కంట్రోల్ రూంకు ఫిర్యాదు వచ్చిందని చెప్పారు. కంట్రోల్ రూం నుంచి వచ్చిన ఆ ఫిర్యాదును ప్రస్తుతం ఎంక్వైరీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. బాధితులు ఎవరైనా కంట్రోల్ రూం లేదా వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఘటన అనంతరం ఏపీ ప్రభుత్వం సహాయక చర్యల్లో సమర్థంగా వ్యవహరించిందన్నారు. ఘటనపై రాజకీయ పార్టీలు రాజకీయాలు చేయడం, విమర్శలు చేయడం సరికాదని సూచించారు. ఒడిశా రైల్వే ప్రమాదంపై ఉన్నతాధికారులు కీలక వివరాలు వెల్లడించారు. ఇప్పటికే రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎలక్ట్రానిక్ ఇంటర్‌లింకింగ్ సిస్టమ్'లో లోపం వల్ల ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలిపారు. రైల్వే బోర్డ్ అధికారులు దీనిపై మరికొన్ని వివరాలు అందించారు. వాళ్లు చెప్పిన వివరాల ఆధారంగా చూస్తే.. ప్రమాదం జరిగిన బాలాసోర్‌లోని బహనగబజార్ వద్ద నాలుగు ట్రాక్‌లున్నాయి. ఇందులో మధ్యలో ఉన్న రెండు మెయిన్ లైన్స్. వీటికి రెండు వైపులా లూప్ లైన్స్ ఉన్నాయి. ఈ రెండు లూప్ లైన్స్‌లోనూ రెండు గూడ్స్ ట్రైన్‌లు ఐరన్ ఓర్ లోడ్‌తో ఉన్నాయి. అదే సమయానికి షాలిమార్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ చెన్నై నుంచి హౌరా వైపు వస్తోంది.సిగ్నలింగ్‌లో పొరపాటు వల్ల కోరమాండల్ లూప్‌లైన్‌లోకి వెళ్లి గూడ్స్‌ని ఢీకొట్టినట్టు రైల్వే బోర్డ్ అధికారులు వివరించారు. అయితే.. ఇది కచ్చితంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం వల్లే జరిగిందని చెప్పడానికి లేదని వెల్లడించారు.

# కొండపిలో ఉద్రిక్తత..

**పోలీసుల అదుపులో తెదేపా ఎమ్మెల్యే**



టంగుటూరు: ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం నాయుడుపాలెంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెదేపా ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి ఇంటి ముట్టడికి వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు యత్నించారు.గత ప్రభుత్వ హయాంలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవకతవకలు జరిగాయని.. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని వైకాపా నేతలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన ఇంటి ముట్టడికి వెళ్లేందుకు టంగుటూరులోని వైకాపా కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున ఆ పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో అక్కడ సుమారు 350 మంది పోలీసులు మోహరించారు.మరోవైపు వైకాపా తీరును నిరసిస్తూ తెదేపా నేతలు ప్రతిస్పందిస్తూ టంగుటూరులోని వరికూటి అశోక్‌బాబు ఇంటి ముట్టడికి బయల్దేరారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు బయల్దేరగా.. మార్గంమధ్యలో 16వ నంబర్ హైవేపై పోలీసులు వారిని అడ్డుకున్నారు.

# ట్రాక్టర్ బోల్తా

**ఏడుగురు మహిళలు మృతి..**
**20 మందికి గాయాలు**



వట్టిచెరుకూరు: గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో విషాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ పంటకాల్వలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళలు మృతిచెందగా..20 మందికి గాయాలయ్యాయి. ముగ్గురు ఘటనాస్థలంలోనే మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు చనిపోయారు. ట్రాక్టర్‌లో సుమారు 40 మంది చేబ్రోలు మండలం జూపూడికి శుభకార్యానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులను ప్రత్తిపాడు మండలం కొండెపాడు వాసులుగా గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. మృతులను నాగమ్మ, మేరమ్మ, రత్నకుమారి, నిర్మల సుహాసిని, ఝాన్సీరాణి, సలోమిగా గుర్తించారు.

# సంపాదకీయం

**మంగళవారం, 06-06-2023**

## సహజ వనరులపై కోల్పోతున్న హక్కు

నీటి వ్యాపారం ప్రపంచ వ్యాపితంగా పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. దాని విలువ 27 వేల కోట్ల డాలర్లు. నీటిపై వివిధ దేశాల్లో బడా బహుళ జాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలను తరలించుకు పోతున్నాయి. సహజ నీటి వనరులపై ప్రజలు హక్కులను కోల్పోతున్నారు. ప్రకృతి సహజమైన నీరు సకల జీవరాసులకు సహజంగా లభించాలి. నీటిని తాగు, సాగు అవసరాలకై ప్రజలందరికీ అందేలా చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చటం లో పాలక ప్రభుత్వాలు అత్యధికం విఫలమవుతూ వస్తున్నాయి. సహజమైన నీటి వనరులు లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్ధకమవుతుంది. ఇంతటి ప్రాధాన్యత గల సహజమైన నీరు గత మూడు దశాబ్దాలకు పైగా ప్రైవేట్‌పరం చేయటం తీవ్రమైందిగత 70 సంవత్సరాల పైగా ప్రపంచ జనాభ మూడు రెట్లు పెరగగా, నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. పరిశ్రమల వాడకానికి నీటి వినియోగం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. పరిశ్రమలకు నీటి అవసరాలు పెరుగుతున్నకొద్దీ ప్రభుత్వ రాయితీలతో, ప్రజల సొమ్ముతో తమ నీటి అవసరాలను తీర్చుకోవటమే కాకుండా, నీటిపై తమ గుత్తాధిపత్యం కోసం పెట్టుబడిదారుల ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పెట్టుబడిదారుల సహజ లక్షణమైన తక్షణ లాభమే తప్ప వారికి నిలకడైన అభివృద్ధి పట్టదు. తాగు నీటి అవసరాలు పెరగటంతో పెట్టుబడిదారులకు నీరు ఎంతో లాభసాటి వ్యాపారంగా మారింది. .ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మటం అంటే, అది మానవ జీవనానికి అత్యంత మౌలిక అవసరమైన నీటిని సాధారణ ప్రజలకు నిరాకరించటమే. 75% వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాల, అమెరికా బహుళ జాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని విపరీతమైన వత్తిడి పెట్టి విజయం సాధించాయి.నీటిని ప్రైవేటీకరణ చేసినప్పుడు బ్రిటన్ లో 1988 -95 మధ్య నీటి బిల్లులు 67% పెరిగాయి. బొలీవియాలో మునిసిపల్ నీటి సరఫరా ప్రైవేటీకరణ తర్వాత నీటి బిల్లుల విపరీతంగా పెరిగాయి. ఆ దేశంలోని కొచమాంబ నగరంలో నీటి యుద్ధాలు జరిగాయి. ఫ్రాన్స్‌లో కూడా నీటి బిల్లులు 150% పెరిగాయి. ఆఫ్రికా ఖండంలో నీటి ప్రైవేటీకరణ తర్వాత ప్రజలకు నీటి హక్కు నిరాకరించబడింది. నీటి అమ్మకం ధరలు 45% పెరగగా, కంపెనీ లాభాలు 692% పెరిగాయి. ఈ కంపెనీల సిఇఒల జీతాలు 700% పెరిగాయి.భారత దేశంలో కూడా నీటి ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున కొనసాగుతున్నది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ కనుసన్నల్లో దేశ జల విధానాలు రూపొందించడం జరుగుతున్నది. 2002 భారత ప్రభుత్వం జాతీయ జల విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానం ప్రకారం ఎక్కడ సాధ్యమైతే అక్కడ జల వనరుల పథకాల ప్లానింగ్, అభివృద్ధి, నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నది. ఒక దశాబ్ద కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిచే ప్రాజెక్టుల సంఖ్య 300కు చేరింది. మహారాష్ట్రలో 48, కర్ణాటకలో 26, తమిళనాడు 25, ఢిల్లీలో 20, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 ప్రాజెక్టులు ప్రైవేట్ భాగస్వామ్యంలో నడుస్తున్నాయి. నీటి సరఫరాలో ఇతర దేశాల్లో లాగానే భారత్‌లోనూ ప్రైవేట్ రంగం విఫమైంది. టాటా సమూహానికి చెందిన జెయుఎస్‌సిఒ, జెంషెడ్‌పూర్‌తో పాటు మైసూర్, భోపాల్, గ్వాలియర్, కొలకత్తా, హోల్దియా, ముజఫర్‌పూర్, చెన్నై నగరాల్లో జల నిర్వహణ బాధ్యతలు తీసుకుని విఫలమైయ్యాయి.జల విధానం రాక ముందే భారత దేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. శివనాధ్ నదిలో 23 కిలో మీటర్ల దూరం పాటు రేడియస్ వాటర్ సప్లయ్‌కి 22 సంవత్సరాలు మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1998లో ఒక కార్పొరేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. ఫలితంగా మొదటిసారి ఒక నది కార్పొరేట్ సంస్థ చేతుల్లోకి పోయింది. 23 కిలోమీటర్ల నదికి ఇరువైపులా కార్పొరేట్ సంస్థ కంచె వేసింది. ఫలితంగా ఆ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు నీటిని వాడుకోవటం పైనా, చేపల వేటపైనా నిషేధానికి గురైయ్యారు. ప్రైవేటీకరణ దుష్పరిణామాలను గమనించిన రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కమిటీ లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసినా మధ్యప్రదేశ్ ప్రభుత్వం లీజుని కొనసాగించింది. సూయజ్, విలెండి, థేమ్స్ వాటర్, బెక్టెల్ వంటి పెద్ద బహుళ జాతి కంపెనీలు భారత దేశంలో నీటి ప్రాజెక్టులు నడుపుతున్నాయి.నీటి వ్యాపారం ద్వారా బడా కంపెనీలు వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుండగా, ప్రజల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. 1990లలో పార్లే కంపెనీ మన దేశంలో 'బిస్లరీ' పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. భారత దేశంలో 3 వేల ఆర్గనైజ్డ్ వాటర్ బాటిల్ కంపెనీలు, మరో 12 వేల అన్-ఆర్గనైజ్డ్ కంపెనీలు ఉన్నాయనే అంచనా ఉంది. పెప్సి, కోకాకోలా వంటి బహుళ జాతి కంపెనీలు ఆక్వాఫీనా, కీన్లీ వంటి బ్రాండ్లతో నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల భారత సంపదను కొల్లగొడుతున్నారు. బిస్లరీ, కీన్లే, ఆక్వాఫీనా, బెయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మానిక్ చంద్ ఆక్సీరిస్ మినరల్ వాటర్, టాటా వాటర్ ప్లస్, రైల్‌నీర్‌లు భారత దేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022 నాటికి భారత్‌లో 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి ప్రతి సంవత్సరం 6,500 కోట్ల నీటి వ్యాపారం జరుగుతుందనే అంచనా ఉంది.బడా వ్యాపార సంస్థల నీటి వ్యాపారం ప్రమాదంగా మారి ప్రపంచ వ్యాపితంగా నీటి కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడతారని అనేక మంది నిపుణులు తెలియచేస్తున్నారు. భారత దేశంలో 2050 నాటికి నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూడా నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి ప్రజలు బయటపడాలంటే, సహజ నీటి వనరులపై ప్రజలదే హక్కని, నీటి వనరులను ప్రైవేటీకరణ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని, బహుళ జాతి కంపెనీల నీటి వ్యాపార అనుమతులను రద్దు చేయాలని ప్రపంచ దేశాల ప్రజలు, భారత దేశం ప్రజలు ఉద్యమించాలి.

# కుప్పంలో టీడీపీ వ్యూహాత్మకంగా అడుగులు

తిరుపతి, జూన్ 5, కుప్పం.. ఏపీ రాజకీయాల్లో కీలక నియోజక వర్గం. టీడీపీ అధినేత చంద్రబాబు వరుస విజయాలతో అసెంబ్లీకి ఎన్నికవుతున్న కుప్పంలో 2019 ఎన్నికల తర్వాత వైసీపీ దూకుడు పెంచడం సైకిల్‌ను ఇబ్బంది పెట్టిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చంద్రబాబును కూడా కలవరం పెట్టించాయి. 1989 నుంచి ఎమ్మెల్యేగా పట్టం కడుతున్న కుప్పం ఓటర్ల కోపం ఎవరిపైనని తెలుసుకునేందుకు చంద్రబాబు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీపై పోస్టు మార్టం నిర్వహించారు. కింది స్థాయి నాయకుల్లో ఉన్న అసంతృప్తి, పార్టీలో పాతుకుపోయిన కొందరు మండలానికో నేత డిక్టేటర్లుగా మారిపోయారని గుర్తించిన చంద్రబాబు నష్టనివారణ చర్యలు చేపట్టారు. కొందరి చేతిలోనే పార్టీ వ్యవహారాలు నడుస్తూ రావడంతో అక్కడ జరిగిన పొరపాట్లను గుర్తించే లోపే కుప్పం నియోజకవర్గంలో గత మూడేళ్లలో జరిగిన అన్ని ఎన్నికల్లో టీడీపీకి అధికార వైసీపీ షాక్‌ల మీద షాక్‌లను ఇచ్చింది. పంచాయితీ ఎన్నికల్లో, పరిషత్ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోనూ కుప్పం నియోజక వర్గంలో క్లీన్ స్వీప్ చేయడంతో టీడీపీ ఢీలా పడింది. చంద్రబాబు పని అయిపోయిందన్న ప్రచారాన్ని వైసీపీ రాష్ట్రమంతా విపించేలా చేసింది. వై నాట్ 175 అంటూ ఏకంగా సీఎం నుంచి ఆ నినాదాన్ని వినిపించిన వైసీపీ.. కుప్పంలో జై జగన్ నినాదం మారుమోగేలా చేసింది. దీంతో ఒకానొక సందర్భంలో కుప్పంలో టీడీపీ డిఫెన్స్‌లో పడిపోయిందన్న టాక్ రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపించింది. దీంతో అలెర్ట్ అయిన చంద్రబాబు కుప్పం పార్టీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు.2019 ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాత వచ్చిన లోకల్ రిజల్ట్స్ ను టిడిపి జీర్ణించుకోలేకపోతోంది. 2024 ఎన్నికలను టార్గెట్ గా పెట్టుకున్న టిడిపి పార్టీ కేడర్ ను సిద్ధం చేసేందుకు పక్కా ప్లాన్ ను ఇంప్లిమెంట్ చేస్తోంది. లక్ష ఓట్ల మెజార్టీయే కుప్పంలో టిడిపి లక్ష్యంగా పనిచేస్తోంది. ఇందులో భాగంగానే గత మార్చిలో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో తూర్పు రాయలసీమ నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన కంచర్ల శ్రీకాంత్ కు కుప్పం బాధ్యతలను అప్పగించింది. ఎమ్మెల్యేగా చంద్రబాబు కొనసాగుతున్నా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కుప్పంకు అందుబాటులో ఉండని పరిస్థితులతో కంచర్ల శ్రీకాంత్ ను కుప్పం కేడర్ కు అందుబాటులో ఉంచడంతో పాటు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రొటోకాల్ అవకాశం కూడా దక్కేలా చేసింది. కుప్పం మున్సిపాలిటీలో కో ఆప్షన్ మెంబర్ స్థానిక టీడీపీ ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్ కు చోటు దక్కడం వల్ల కుప్పంలో అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, అభివృద్ధిపై నిలదీసేందుకు సమయం దొరుకుతుందన్న భావనలో టీడీపీ ఉంది. ఇందులో భాగంగానే స్టేట్ లెజిస్లేచర్ సెక్రెటరీ రామాచార్యుల ఆదేశాలు, జీఏడీ నుంచి ప్రొటోకాల్ కల్పిస్తూ ఉత్తర్వులు కూడా జిల్లా యంత్రాంగానికి చేరాయి.ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు అధికార యంత్రాంగంపై పట్టుకోసం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు పట్టం కట్టిన టీడీపీ హైకమాండ్ వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తోంది. మరోవైపు కుప్పం టీడీపీలోని సీనియర్లతో విసిగి పోయిన కేడర్ కు కొత్త నాయకుడిని పరిచయం చేయడం ద్వారా ద్వితీయ శ్రేణి నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తగ్గించే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే టీడీపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుప్పంకు మకాం మార్చేలా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఒకవైపు పార్టీలోని సీనియర్లకు చెక్ పెట్టి యువతను పార్టీ దగ్గరకు చేరదీసేందుకు దోహదపడుతుందని కొందరు టీడీపీ నియోజకవర్గ నేతలు ఆశాభావం వ్యక్తంచేశారు. కుప్పంలో పార్టీని బలోపేతం చేసే స్ట్రాటజీలో భాగంగా పార్టీ అధినాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తాయని ధీమా వ్యక్తంచేస్తున్నారు.

# లక్ష మంది ఐటీ ప్రొఫెషనల్స్ తో వైసీపీ



విజయవాడ, జూన్ 5, ఏపీలోని అధికార వైఎస్సార్సీపీకి చెందిన ఐటీ విభాగం వినూత్నంగా లక్ష మంది ఐటీ ప్రొఫెషనల్స్‌తో ఒక భారీ ఐటీ సైన్యాన్ని రూపొందిస్తోంది. దీనికి సంబంధించి మిషన్ ఐటీ ఆర్మీని ఆ పార్టీ ఐటీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌కుమార్ రెడ్డి పోసింరెడ్డి శనివారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఆ పార్టీ ఐటీ విభాగం ఐటీ ప్రొఫెషనల్స్‌తో ఒక భారీ సదస్సును నిర్వహించింది. ఈ సదసుకు హైదరాబాద్ జంటనగరాల్లోని వైసీపీ అభిమానులైన ఐటీ ఉద్యోగులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ ఐటీ ప్రొఫెషనల్స్ భారీ ఎత్తన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి ఒక బలమైన శక్తిమంతమైన ఐటీ సైన్యం ఉండాలని తాము భావించామన్నారు. మిషన్ ఐటీ ఆర్మీ పేరిట వైసీపీకి ఒక భారీ ఐటీ ఆర్మీని ఆవిష్కరిస్తున్నామన్నారు. వైసీపీ ఐటీ విభాగానికి 5 లక్షలకు పైగా సభ్యత్వముందన్నారు. వీరిలో కనీసం లక్ష మందితో బలీయమైన ఐటీ సైన్యాన్ని ఏర్పాటు చేసి పార్టీ సేవలకు అంకితం చేయాలనే ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను ప్రారంభించామన్నారు. పార్టీ అభిమానులైన ఐటీ నిపుణులు, ఉద్యోగులంతా కూడా ఈ సైన్యంలో చేరి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. దీని కోసం ప్రత్యేక పోర్టల్‌ను ఆరంభించామన్నారు.అంతా కూడా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడ గ్రామీణ యువత, గ్రామాల్లోని ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లతో మమేకమవుతారని, వారి సాధకబాధలు తెలుసుకుని వారికి మంచి ఉద్యోగావకాశాలు లభించేలా ఈ వేదిక కృషి చేస్తుందన్నారు. అలాగే పార్టీ విజయాలను, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ సాధించిన విజయాలను, సంక్షేమ కార్యక్రమ ఫలాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామన్నారు. ఈ తరహా సదస్సులను దేశంలోని ముఖ్య పట్టణాల్లో నిర్వహించి ఆ ప్రాంతాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్‌తో అనుసంధానమవుతామన్నారు. ఐటీ వింగ్ పార్టీకి, పార్టీ అభిమానులైన ఐటీ ప్రొఫెషనల్స్‌కు మధ్య ఒక వారధిగా వ్యవహరిస్తుందన్నారు. చంద్రబాబుది రియల్ ఎస్టేట్ వ్యాపారం తాను ఐటీ అభివృద్ధి చేశానని టీడీపీ నేత చంద్రబాబు నిత్యం సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటుంటారని సునీల్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. నిజానికి హైదరాబాద్‌లో ఐటీ ప్రగతికి బీజం పడింది మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డ హయాంలో అయితే తదనంతరం ఐటీ ఊపందుకుంది మాత్రం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనేనని, ఇవేవో దాచేస్తే దాగే గణాంకాలు కావని, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చెప్పిన లెక్కలేనని చెప్పారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ పేరిట ఆయన హంగామా చేసి తన వాళ్ల చేత భూములు కొనిపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని విమర్శించారు. అమరావతిలో కూడా అలాగే రాజధాని పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి రాష్ట్రాన్ని ముంచేశారన్నారు. కోవిడ్ కష్టాలు చుట్టుముట్టినా కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ రాష్ట్రాన్ని ప్రగతి పథంవైపు సమర్ధవంతంగా నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వంలో పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి ఊపందుకుంటోందన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఏపీవైపు చూస్తోందని, విశాఖపట్నం ప్రఖ్యాత ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెంది, దేశంలోని పెద్ద పెద్ద నగరాలతోనే పోటీపడబోతోందన్నారు. ఇప్పటికే ఇక్కడ అదాని లాంటి సంస్థ అతి పెద్ద డాటా కేంద్రాన్ని ఏర్పాటు చేసి 50వేల ఉద్యోగాలు కల్పించబోతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఐటీ విధానపత్రం ద్వారా రాబోయే మూడేళ్లలో మరో 50వేల ఉద్యోగాలు ఈ రంగంలో కల్పించబోతున్నామన్నారు.

## రైలు ప్రమాద మృతులకు విశాఖలో ఏఐఎస్ఎఫ్ సభ్యుల ఘన నివాళి

విశాఖపట్నంఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి విశా ఖలో ఏఐఎస్ఎఫ్ సభ్యులు నివాళి అర్పించారు.రైల్వే శాఖకు సాంకేతికం గా అభివృద్ది చేస్తున్నామని అధికారు లు చెబుతుంటే జరుగుతున్న ప్రమా దాలకు ఎవరు భాద్యులంటూ ఏఐ ఎస్ఎఫ్ సభ్యులు ప్రశ్నించారు.రైల్వే స్టేషన్ వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాదంలో గాయ పడిన క్షతగాత్రులు కొలుకోవాలని ఆకాక్షించారు.కేంద్రప్రభుత్వం, రైల్వే శాఖలో,రైల్వే ప్రమాద నిరోధక వ్యవస్థ ద్వారా 2022లో సుమారు 400 కోట్లు ఖర్చుపెట్టి కవచ్ వ్యవస్థ ఆటోమెటిక్ బ్రేక్ సిస్టమ్ ను అందుబాటులోకి తీసు కొచ్చినా ప్రమాదాలు అరికట్టలేకపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేలా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం విఫలమైందని,ఈ ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి భాద్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు

**ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

కోరుట్ల, పర్యావరణ పరిరక్షణ తోనే భావితరాలకు భవిష్యత్తు అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు..సోమవారంజూన్-5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికోరుట్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య- అనిల్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లతో కలసి మొక్కలు నాటారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతి అందిస్తున్న వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తే భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన గాలి, నీరు పొందలేవని చెప్పారు. ప్రకృతిలో భాగమైన వృక్షలను సంరక్షించడం ద్వారా పరిశు భ్రమైన గాలి అందరికీ లభిస్తుందన్నారు. సకాలంలో వర్షాలు పడాలన్న వృక్ష సంపదను కాపాడుకోవాలని సూచించారు.వివిధ రకాల కాలుష్యాలను అధిగమించడానికి మానవాళి స్వచ్ఛమైన ప్రాణవాయువును పీల్చడానికి పచ్చని చెట్లను పెంచడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ఉద్యోగస్తుల వరకు తమ తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగ్యస్వాములమవుతామని గుర్తెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి బట్ట సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేస్తూ, జ్యూట్ బ్యాగులను మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చిటి వెంకట్రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఎంపీపీ తోట నారాయణ, నాయకులు ఆడెపు మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.శ్రీ వేంకటేశ్వర సమాఖ్య సభ్యులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 31 వ వార్డులోని శ్రీ వేంకటేశ్వర సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ హాజరై సమాఖ్య సంఘం సభ్యులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.అలాగే ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలను సంఘం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, మెప్మా సీవో సోమిడి శివ కుమార్,ఆర్పీ గంగ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కూతుర్ని హీరోయిన్ చేయాలనుకుంది, బలవంతంగా అమ్మాయికి ఇంజక్షన్లు

విజయనగరం, జూన్ 5, కన్న కూతురి పట్ల ఓ తల్లి అత్యంత పాశవికంగా వ్యవహరించింది. తొమ్మిది నెలలు కడుపులో మోసి కంటికి రెప్పలా కాపాడుకుంది. పుట్టిన పాప అందంగా ఉండడంతో.. ఆమెకు సినిమాలపై ఉన్న పిచ్చితో పాపను హీరోయిన్ చేయాలనుకుంది. కానీ కూతురు చిన్నగా ఉండడంతో.. ఇప్పుడు సినీ రంగంలోకి పంపించలేకపోయింది. దీంతో ఎలాగైనా సరే హీరోయిన్ ను చేయాలనుకుని పాపకు డ్రగ్ ఇంజెక్షన్లు ఇప్పిస్తోంది. ఆ తర్వాత డబ్బుల కోసం కూతురును వ్యభిచారం చేయించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది ఆ తల్లి. ఈ టార్చర్ భరించేలని ఆ బాలిక రోజూ విపరీతంగా ఏడుస్తున్నా పట్టించుకోకుండా కన్నబిడ్డతోనే వ్యాపారం చేసి కోటీశ్వరురాలు అవ్వాలనుకుంది. అయితే ఈ హృదయవిదారక ఘటన విజయనగరంలో వెలుగులోకి వచ్చింది. కూతురుని హీరోయిన్ చేయాలనే పిచ్చిలో నరకం చూపింది. మాయగాళ్ల మాటలు విని అభం శుభం తెలియని బాలికకు ఇంజెక్షన్లు ఇచ్చి శరీరాన్ని కుళ్ల బొడిచింది. మాట వినకపోతే చిత్రహింసలు పెట్టి వేధించింది. ఆ బాధ భరించలేక బాలిక చైల్డ్ లైన్ అధికారులను ఆశ్రయించడంతో ఎట్టకేలకూ తల్లి చెర నుండి బయటపడింది. ఈ వ్యవహారం సంచలనంగా మారింది.విజయనగరం తోటపాలెంలో నివాసం ఉండే మహిళకు కుమార్తె పుట్టిన తర్వాత భర్త చనిపోయాడు. దీంతో ఆమె మరో వ్యక్తితో కలిసి ఉంటున్నట్లు సమాచారం. మొదటి భర్తతో పుట్టిన బాలిక విశాఖలో ప్రభుత్వ విద్యాసంస్థలో ఇటీవలే టెన్త్ క్లాస్ పూర్తి చేసి, వేసవి సెలవులకు ఇంటికొచ్చింది. పాపను ఇప్పుడే సినిమాల్లోకి పంపాలంటే పెద్దగా అయ్యేలా ఇంజెక్షన్లు ఉంటాయని కూడా ఆమెకు తెలిపాడు. దీంతో ఆమె కూడా పాప త్వరగా ఎదిగితే కోట్లు సంపాధించొచ్చు, హీరోయిన్ అయిపోతుందని.. డ్రగ్ ఇంజెక్షన్లు ఇవ్వడం ప్రారంభించాడు. అది తట్టులకోలేని బాలిక వద్దమ్మా, వద్దమ్మా అంటూ గుండెలవిసేలా రోదించింది. అయినా కూతురు బాధను పట్టించుకోకుండా ఇంజెక్షన్లు ఇస్తూనే పోయింది. ఇది చాలదన్నట్లు పెద్ద పెద్ద వాళ్ల కోరికలు తీర్చితే.. పెద్ద పెద్ద సినిమాల్లో ఆఫర్లు ఇస్తారని చెప్పింది. మంచి భవిష్యత్తు ఉంటుందని.. కోట్లు సంపాదించొచ్చు అని ప్రలోభపెట్టేది. కానీ బాలిక మాత్రం అందుకు అస్సలే ఒప్పుకోలేదు. దీంతో కూతురు తనకు నచ్చినట్లు చేసేలా చేసుకునేందుకు చిత్రహింసలు పెట్టింది. బాలికకు పలుమార్లు నిద్రమాత్రలు కూడా ఇచ్చింది.

# స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు




చంద్ర రాజేశ్వరరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామ్యవాదిగా, తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. రాజేశ్వరరావు తీరాంధ్ర ప్రాంతపు సంపన్న కమ్మ రైతు కుటుంబంలో జన్మించాడు. 28 సంవత్సరాలకు పైగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1992లో ఆనారోగ్యకారణాల వల్ల విరమించుకున్నాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు తో సోవియట్ యూనియన్, 'ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయి. దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదు ను మ్యూజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ప్రతిపాదించాడు. రాజేశ్వరరావు సంపన్న రైతు కుటుంబం నుండి వచ్చారు. అతను జూన్ 6, 1914 న భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం , కృష్ణా జిల్లా , మంగళపురం గ్రామంలో జన్మించాడు. అతను తన వైద్య విద్యను వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో, విశాఖపట్నంలోని వైద్య కళాశాలలో పొందాడు .

**-నేడు ఆయన జయంతి**

అతను 1931లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా లో చేరాడు. ఆయన 1954, 1955లో ఆల్-ఇండియా కిసాన్ సభ (రైతుల లీగ్) ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. డిసెంబర్ 1964లో అతను జాతీయ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. మానవతా వాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవాడు. కారుగానీ, కార్యదర్శిగాని లేకుండానే పని నిర్వహించారు ఢిల్లీ లో వేసవిలో ఉష్ణోగ్రత భరించరానంత ఉన్నప్పటికీ కూలర్ కాని, ఎముకలు కొరికే చలి ఉన్నా హీటర్ కానీ వాడలేదు. పార్టీ క్యాంటీన్‌లో వాలంటీర్లతో కలిసే భోజనం చేసేవాడు. "నాకు ఆస్తిపాస్తులు లేవు. నేను ఎవరికీ ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదు" అనేవాడు. పంచె కాలిపైకి కట్టి, నెత్తికి తలగుడ్డ చుట్టి గ్రామీణ ప్రజలతో కలిసిపోవడం ఆయన నైజం. గ్రాంథిక భాష వాడడు. ఎదుటివారు తన వైఖరిని, విధానాలను విమర్శించినా చాలా ఓపికతో వినేవాడు. మహిళలు సభలకు హాజరయ్యేందుకు వీలుగా రాత్రి వేళల్లో సమావేశాలు పెట్టవద్దని సూచించేవాడు. హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవాడు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవాడు. రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ 1994 ఏప్రిల్ 9న మరణించాడు. ఆయన స్మారకార్థం హైదరాబాదు శివార్లలోని కొండాపూర్‌లో ఉన్న చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీశ్రీ 1947లో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న చంద్రరాజేశ్వరరావును అనుసరించి ఎన్నికల సభల్లో పాల్గొనేవారు. ఈ సమయంలో చంద్ర రాజేశ్వరరావు నంద్యాల రాజకీయ సభలో శ్రీశ్రీని మొట్టమొదటి సారి మహాకవి అన్నారు, ఆ తర్వాత సాహిత్యలోకంలోనూ, సాధారణ ప్రజల్లోనూ కూడా శ్రీశ్రీకి మహాకవి అన్న బిరుదు స్థిరపడిపోయింది. ఆయన కుమారుడు చంద్ర చంద్రశేఖర్, మనవడు చంద్ర జైదీప్ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాల్లో ఉన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజేశ్వరరావు ఆ ఉద్యమ ధ్రువతారగా చిరస్మరణీయులు.

# ఆదిత్య కు కొత్త తిప్పలు

హైదరాబాద్, జూన్ 5, (న్యూస్ పల్స్)'ఆదిత్య కన్ స్ట్రక్షన్ పేరుతో తోట చంద్రశేఖర్ కుటుంబం అందినకాడికి దొచుకుంటోందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫోకస్ పెట్టిన ఆధారాలతో సహా మూడు కథనాలు ఇచ్చింది. హఫీజ్ పేట్ లో మళ్లీ అమ్మితే రిజిస్ట్రేషన్ కావని బట్టబయలు చేసింది. టైటిల్ గ్యారెంటీ విషయంలో బాధితుల్లో కన్ఫ్యూజన్ నెలకొంది. షేక్ పేట్ లోని ఎఫ్, జీ, హెచ్ బ్లాక్ పనులు ఆగస్టు కల్లా ఇస్తామని హామీ ఇచ్చి.. వారం రోజుల క్రితమే పనులు మొదలు పెడుతామని చెప్పినా.. ఇప్పటికీ అనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదు. అత్యధికంగా బాధితులు ఉన్న హెచ్ బ్లాక్ వైపు చూడటం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడలా ఉంది పరిస్థితి. దీంతో ఆదిత్య వారి మాటలపై నమ్మకం పోతోందని బాధితులు ఆరోపిస్తున్నారు. పేరు కోసం నీళ్లలా డబ్బులు ఖర్చు చేయడంతో ఇప్పుడు భారంగా మారిందని.. తమకు శాపం అయిందని అనుకుంటున్నారు. పైగా, థర్డ్ పార్టీలకు డబ్బులు సమకూర్చడంలో విఫలం అవుతున్నారని బాధితుల్లో చర్చ జరుగుతోంది. ఆదిత్య కన్ స్ట్రక్షన్ పై జీహెచ్ఎంసీ దర్యాప్తు మొదలు పెట్టింది. హఫీజ్ పేట్ లో మూడేళ్ల క్రితం పూర్తి చేయాల్సిన నిర్మాణం ఎందుకు ఆగిపోయింది? ఫ్లాట్ ఓనర్స్ వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులు ఏం చేశారు? ఎంత మంది బాధితులు ఉన్నారు? అనే లెక్క తేల్చే పనిలో ఉంది. కాలం చెల్లిన పర్మిషన్ కాపీతో ఎలాంటి మోసాలు చేస్తున్నారో విచారణ చేయనున్నారు. రిజిస్ట్రేషన్ కాని ఫ్లాట్స్ ని ఎలా అమ్ముతున్నారో సమాచారం రాబట్టనున్నారు. రెరా యాక్ట్ తమకు వర్తించదంటూ తప్పించుకుంటున్న ఆదిత్య.. కస్టమర్స్ విషయంలో అనుసరిస్తున్న విధానాలపై నిజానిజాలు తేల్చేందుకు ఓ మహిళా డిప్యూటీ కమిషనర్ కి బాధ్యతలు అప్పగించినట్లు ఉన్నాతాధికారుల ద్వారా తెలుస్తోంది. నిండా మునిగిన వారికి చలి తెలియదన్నట్లు ఆదిత్య తోట చంద్రశేఖర్ పరిస్థితి అలానే కనిపిస్తోంది. ఎంతమంది మోసపోయినా తనకేం సంబంధం లేదన్నట్టు చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కోర్టులను తప్పుదారి పట్టించి.. తెచ్చుకున్న తీర్పులతో అధికారులను మేనేజ్ చేసి జీహెచ్ఎంసీ నుంచి ఆదిత్య కన్ స్ట్రక్షన్స్ హఫీజ్ పేట్ లో అనుమతులు తీసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. అప్పటికే సుప్రీం స్పష్టమైన తీర్పునిచ్చింది. కానీ, హైకోర్టులో మరో తీర్పు తెచ్చుకున్నారు. పాయిగా భూముల్లో వచ్చే తీర్పులన్నీ తుమ్మితే ఊడిపోయే ముక్కులా ఉంటాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. రోజుకో తీర్పుతో 60 ఏండ్లుగా ఎటూ తేలడం లేదు. జీహెచ్ఎంసీ ఇచ్చిన అనుమతులు 2020 వరకు ముగిశాయి. మళ్లీ రెన్యువల్ కి అప్లై చేసుకున్నా.. అధికారులు ఇచ్చే ధైర్యం చేయడం లేదు. ఒకవైపు ఫ్లాట్ ఓనర్స్ ని మోసం చేయడాన్ని చూస్తూ.. టైటిల్ వివాదం ఉండటంతో తాము ఏమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారు. కానీ, అక్రమంగా జరుగుతున్న కన్ స్ట్రక్షన్ ని మాత్రం ఆపలేకపోతున్నారు. 2016కి ఇప్పటి అనుమతుల్లోనూ, చట్టాల్లోనూ మార్పులు వచ్చాయి. రెరా యాక్ట్ వర్తిస్తుంది. కొత్త మున్సిపల్ చట్టం అమల్లో ఉంది. అన్ని అనుమతులు ఉన్నా మళ్లీ అమ్ముకునేందుకు వీలు లేకపోవడంతో సబ్ రిజిస్ట్రార్ ల వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాగుడు మూతల వ్యవహారంలో ఫ్లాట్స్ కొనుగోలు చేసిన వారు దగాకు గురవుతున్నారు. థర్డ్ పార్టీల పేరుతో మోసాలునిర్మించే స్థోమత లేకపోడంతో థర్డ్ పార్టీకి అమ్మేస్తున్నారు.

# కోటిన్నర మందికి కంటి వెలుగు

హైదరాబాద్, జూన 5, (న్యూస్ పల్స్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కింద ఇప్పటి వరకు 1.58 కోట్ల మందికి పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కంటి పరీక్ష కార్యక్రమం. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారు. 22,21,494 మందికి రీడింగ్ గ్లాసెస్ అందించారు. అంధత్వ రహిత తెలంగాణ నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం 12,304 గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో కొనసాగుతోంది. ఆగస్టు 15, 2018న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 8 నెలల పాటు కొనసాగింది, ఇందులో 1.50 కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 50 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి 2023 జనవరి 18న రెండవ దశను ప్రారంభించారు. 89 పని దినాలలో 96.21 శాతం మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 100 పనిదినాల లక్ష్యంలో ప్రజలందరికీ కంటి పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇతర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు చురుగ్గా పాల్గొంటున్నారు. బృందాల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిలో నాణ్యత నియంత్రణ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగితే 2 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉందని వైద్యశాఖ అధికారులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టడం గర్వకారణమన్నారు. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించి శిబిరాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం మేరకు ముందస్తు ప్రణాళికలు, నిరంతర పర్యవేక్షణ, రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోపాలను సరిదిద్దుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పటిష్టంగా అమలు చేస్తున్నారు. శిబిరాల్లో నమోదైన లెక్కల ప్రకారం అన్ని జిల్లాల్లో కంటి చూపు మందగించే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. వారు దగ్గరగా ఉన్న వస్తువులను చూడలేరు. 40 ఏళ్లు పైబడిన చాలా మంది దగ్గరి దృష్టి లోపంతో శిబిరానికి వస్తుంటారు. అలాంటి వారికి వెంటనే రీడింగ్ గ్లాసెస్ అందజేస్తారు. వీటితోపాటు కంటి సమస్యలతో వస్తున్న పలువురికి విటమిన్ ఎ, డి, బి కాంప్లెక్స్ మాత్రలను పంపిణీ చేస్తున్నారు. 50 ఏళ్లు పైబడిన వారు ఎక్కువగా కంటి శుక్లాలతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి సమాచారం అందిస్తున్నామని వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికే శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు.



# 10 లక్షల సీసీటీవీల్లో పనిచేయనవి 4 లక్షలు

హైదరాబాద్, జూన్ 5, (న్యూస్ పల్స్) విజువల్ పోలీసింగ్ సిస్టమ్‌లో వంద శాతం ఫలితాలు సాధించినట్లు ఇటీవల రిటైరైన డీజీపీ మహేందర్?రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన ఏడు నిమిషాల్లోనే ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుంటున్నట్టు తెలిపారు. కానీ, వాస్తవ పరిస్థితులు దీనికి పూర్తి భిన్నం. ఈ ఏడాది జనవరి 24న జియాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య ఇందుకు నిదర్శనం. ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో సాయినాథ్‌ను చిన్ననాటి స్నేహితులు పట్టపగలే జియాగూడ బైపాస్?రోడ్ దగ్గర కత్తులతో పొడిచి చంపేశారు. అక్కడ కానిస్టేబుల్ సహా వందలమంది ఉన్నా హంతకులు ముగ్గురూ తాపీగా తప్పించుకున్నారు. బజార్ ఘాట్ రోడ్డులో సైతం ఫిరోజ్ అనే రౌడీషీటర్ను ప్రత్యర్థులు నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే కత్తులతో పొడిచి కిరాతకంగా హతమార్చారు. ఇలాంటివెన్నో హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ వాస్తవ పరిస్థితులకు ఉదాహరణలు. దేశంలోనే అత్యధిక సీసీ కెమెరాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయని హోం మంత్రి మహమూద్ అలీ, ఇటు పోలీసు ఉన్నతాధికారులు తరచూ గర్వంగా చెప్తుంటారు. అందులో నిజం ఉన్నా.. పూర్తి వాస్తవం కాదు. పోలీసు రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 10 లక్షల 25వేల 849 సీసీ కెమెరాలు ఉన్నాయి. అయితే, వీటిలో కనీసం 35% నుంచి 40% సీసీ కెమెరాలు పని చేయవు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. 4,500 కోట్లుగా ఉన్న హోంశాఖ బడ్జెట్ ప్రస్తుతం రూ. 9,500 కోట్లకు పెరిగినా పరిస్థితి పూర్తిగా అదుపులోకి రావడంలేదు. మహిళ భద్రతకు అత్యంత ప్రాధాన్యతం ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే షీ టీమ్స్?ఏర్పాటు చేశామని ప్రభుత్వం పేర్కొంటున్నది. అయితే, మహిళలపై జరుగుతున్న నేరాలు ఏమాత్రం తగ్గడంలేదు. ఒక్క 2022లోనే రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన నేరాల సంఖ్య 17,908. వీటిలో 2,126 అత్యాచారాలు, 40 వరకట్న హత్యలు, 126 వరకట్న మరణాలు, 9,071 వరకట్న వేధింపులు, 181 హత్యలు, 4,964 మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులున్నాయి. ఈవ్?టీజింగ్?సంబంధించి 7,572 కేసులు నమోదయ్యాయి. ఏ సీనియర్ పోలీస్?అధికారిని ప్రశ్నించినా దోపిడీలు, దొంగతనాలు, చోరీలను నిరోధించటంతో పాటు ఆయా కేసుల్లో కనీసం 70 శాతం సొత్తును రికవరీ చేస్తేనే కరెక్ట్?పోలీసింగ్?అని చెబుతారు. అయితే, రాష్ట్రంలో ఏ రాత్రి ఏం జరుగుతుందోనన్న భయాందోళనల మధ్యనే జనం కాలం గడుపుతున్నారు. ఒక్క 2022లోనే బందిపోటు దోపిడీలు, దోపిడీలు, దొంగతనాలు, సాధారణ చోరీలు అన్నీ కలిసి రాష్ట్రం మొత్తం మీద 24,282 కేసులు నమోదయ్యాయంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం అన్నింటికన్నా ఆందోళన కలిగిస్తున్నవి సైబర్?నేరాలు. ఇన్?స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రాం తదితర యాప్‌లను ఉపయోగించుకుంటున్న సైబర్?నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వీడియో కాల్స్?రికార్డింగ్?చేసి.. మార్ఫింగ్?వీడియోను సోషల్?మీడియాలో పోస్ట్?చేస్తామని డబ్బు గుంజుతున్నారు. ఒక్క 2022లోనే ఈ తరహా నేరాలపై 13,895 కేసులు నమోదయ్యాయి. దానికి ముందు సంవత్సరం నమోదైన కేసుల సంఖ్య కేవలం 8,839 మాత్రమే. అంటే ఒక్క సంవత్సరంలోనే సైబర్? నేరాల సంఖ్య 57 శాతం పెరిగిందన్న మాట. ఉగ్రవాదుల ఆట కట్టించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కౌంటర్ ఇంటెలిజెన్స్?వింగ్? ప్రస్తుతం నిద్రావస్థలో ఉన్నది. ఈ సెల్ ప్రారంభంలో లా అండ్ ఆర్డర్ ఎస్సైలను ఎంపిక చేసినట్టుగా కాకుండా ప్రత్యేక అర్హతలు ఉన్నవారిని ఈ సెల్ కోసం ఎంపిక చేసి వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి విధుల్లో చేర్పించుకున్నారు. ప్రారంభంలో ఈ సెల్ ఉగ్రవాదుల ఆట కట్టించటంలో మంచి ఫలితాలను కూడా సాధించింది. అయితే, ఆ తరువాత పోలీసు ఉన్నతాధికారులు ఈ సెల్‌లో పని చేస్తున్న వారిని పోలీస్?స్టేషన్లకు బదిలీ చేసి అక్కడున్న వారిని కౌంటర్ ఇంటెలిజెన్స్?వింగ్‌కు మార్చడంతో ఈ సెల్?పడకేసింది. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్‌లో డ్రగ్స్?వినియోగం గణనీయంగా పెరిగిపోతున్నది. పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ ప్రాంతాల నుంచి టన్నుల్లో గంజాయి ఇక్కడకు వస్తుండగా గోవా నుంచి హెరాయిన్?తదితర సింథటిక్? డ్రగ్స్ అడ్డూ అదుపు లేకుండా వచ్చి చేరుతున్నాయి. ఆఫ్రికన్?దేశాలకు చెందిన పలువురు వీటిని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. గడిచిన ఒక్క ఏడాదిలోనే ఈ విధంగా డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడ్డ 12మంది ఆఫ్రికన్ దేశస్తులను వారి వారి దేశాలకు పంపించేయడం గమనార్హం. అయితే, మాదక ద్రవ్యాల దందా చేస్తూ దొరికిన వారి కంటే దొరకని వారి సంఖ్య పదింతలు ఉంటుందని పోలీసు వర్గాలే చెబుతున్నాయి. ఒకవైపు ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూనే మరోవైపు విచారణ పేర అనుమానితులను చిత్రహింసలు పెడుతున్నారు మన పోలీసులు. ఈ క్రమంలో కొందరి ప్రాణాలు కూడా పోయాయి. దీనికి నిదర్శనంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్?స్టేషన్?లో జరిగిన మరియమ్మ లాకప్?డెత్? ఉదంతాన్ని పేర్కొనవచ్చు. ఈ విషాదాన్ని మరిచిపోక ముందే ఫిబ్రవరిలో మెదక్ టౌన్ పోలీసులు ఓ దొంగతనం కేసులో ఖదీర్?ఖాన్?అనే వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టారు. మూడు రోజుల తర్వాత ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. సెల్?ఫోన్?చోరీ కేసులో ఎల్బీనగర్ నివాసి చిరంజీవిని పోలీస్?స్టేషన్‌కు తీసుకెళ్లి తమదైన శైలిలో ఇంటరాగేషన్?చేసి అతని ప్రాణాలను బలి తీసుకోవటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. సిట్?రాష్ట్రంలో విశ్వసనీయత కోల్పోయింది. ముఖ్యమైన కేసుల విచారణకు ఏర్పాటు చేసే ఈ సెల్ అనేకానేక ప్రలోభాలకు లోనవుతున్నదని.. పారదర్శక దర్యాప్తు చేయడంలేదని విమర్శలు ఉన్నాయి. ఇందుకు టాలీవుడ్?ప్రముఖులకు డ్రగ్స్‌తో సంబంధం ఉందన్న కేసును ఉదాహరణగా చెప్పవచ్చు. పోలీసు సిబ్బందికి వీక్లీ ఆఫ్, ఎనిమిది గంటల డ్యూటీ విధానాన్ని అమలు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. హోంగార్డులను పర్మినెంట్ చేసే హామీ కూడా ఏండ్లు గడుస్తున్నా నెరవేరలేదు. పోలీసుల ఆరోగ్య అవసరాలకు ప్రత్యేకంగా 'ఆరోగ్య భద్రత' స్కీమ్ తెచ్చినా దానికి సర్కారు నుంచి నిధులు విడుదల కావడంలేదు.

# ఖమ్మంలో మరో మెడికల్ విద్యార్థిని ఆత్మహత్య

**నిప్పంటించుకున్న విద్యార్థిని మానస**

**కొన్నాళ్ల క్రితమే తండ్రి మృతి**

**ఆ మనోవేదనే బలవన్మరణానికి కారణం?**

ఖమ్మం సంచలనం సృష్టించిన మెడికో ప్రీతి ఆత్మహత్య ఘటన మరువకముందే.. ఖమ్మంలో మరో మెడికల్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. వరంగల్ పోచమ్మ మైదానం ప్రాంతానికి చెందిన సముద్రాల మానస (22) ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో డెంటల్ నాలుగో ఏడాది చదువుతూ కళాశాల సమీపంలోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటోంది. ఆదివారం రాత్రి హాస్టల్ భవనం పై అంతస్తులో తాను ఉంటున్న గదిలోకి వెళ్లిన మానస.. పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె గదిలో నుంచి మంటలు వస్తుండటాన్ని గమనించిన సీనియర్ విద్యార్థిని కేకలు వేయడంతో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు అక్కడికి చేరుకుని గది తలుపులు పగలగొట్టి మంటలను ఆర్పారు. కానీ, మానస అప్పటికే మృతి చెందింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలి వద్దకు చేరుకుని మానస మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా..కొంతకాలం క్రితం మానస తండ్రి మృతి చెందారని.. అప్పట్నుంచీ ఆమె మనోవేదనతో ఉందని సమాచారం...

# గ్యాంగ్‌స్టర్ ముక్తార్ అన్సారీకి జీవితకాల శిక్ష

వారణాసి: గ్యాంగ్‌స్టర్ ముక్తార్ అన్సారీకి జీవితకాల శిక్షను విధించారు. వారణాసిలోని ఎంపీ ఎమ్మెల్యే కోర్టు ఇవాళ ఈ తీర్పును ఇచ్చింది. 32 ఏళ్ల క్రితం జరిగిన అవదేశ్ రాయ్ మర్డర్ కేసులో కోర్టు ఈ తీర్పును వెలువరించింది. ముక్తార్ అన్సారీ ఇప్పటికే జైలు జీవితాన్ని అనుభవిస్తున్నాడు. కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే అజయ్ రాయ్ సోదరుడు అవదేశ్ రాయ్‌ను 1991, ఆగస్టు 3వ తేదీన కాల్చి చంపారు. వారణాసిలోని అజయ్ రాయ్ ఇంటి ముందు ఈ ఘటన జరిగింది. ఆ ఘటనలో అన్సారీతో పాటు ఇతరులపై కేసు బుక్ చేశారు. ఇదే కేసులో ముక్తార్ అన్సారీపై లక్ష జరిమానా వేశారు. అన్సారీపై 61 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అతను దోషిగా తేలడం ఇది అయిదోసారి.



అతనిపై మరో 20 కేసులు విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల ఏప్రిల్‌లోనే ఓ కిడ్నాప్-మర్డర్ కేసులో అతనికి పదేళ్ల జైలు శిక్ష పడింది.

# భట్టికి గిరిజన మహిళల ఘనస్వాగతం

అచ్చంపేటసీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 81వ రోజు సోమవారం అచ్చంపేట నియోజకవర్గ గ్రామానికి చేరుకున్న సందర్భంగా లంబాడ మహిళలు తమ బంజారా నృత్యాలతో ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పారు గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దేవమైన ముత్యాలమ్మ ఆలయంలో భట్టి విక్రమార్క, మల్లు రవి గారలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొర్ర శంకర్, కేతావత్తు హనుమంతు నాయక్, బద్రు తదితరులు తమ ఇండ్లకు కరెంటు కనెక్షన్ ఇచ్చి గత ఐదు సంవత్సరాలుగా మీటర్లు బిగించలేదని, కానీ ప్రతి మూడు నెలలకు ఒకసారి 10 నుంచి 12 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండే రెండు బల్బులు ఒక ఫ్యానుకు ఇంత బిల్లు వేస్తే మేము ఎట్లా కట్టాలి? మేము ఎట్లా బతకాలని? బోరున విలపించారు. కేతవతు హనుమంతు నాయక్, కొర్ర శంకర్ ఇద్దరు వారి ఇండ్లకు భట్టి విక్రమార్కని తీసుకువెళ్లి వాళ్ళు వాడుతున్న కరెంటు బల్బులు, ఫ్యాన్లను చూపించారు. మమ్మల్ని కరెంటు అధికారులు చాలా దోపిడీ చేస్తున్నారని ఇది కాకుండా విజిలెన్స్ దారుల పేరిట వచ్చి మీటర్ లేదంటూ భారీ మొత్తంలో ఫైన్లు వేస్తున్నారని మొరపెట్టుకున్నారు. కరెంట్ ఉన్నతాధికారులతో మాట్లాడి మా సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. తప్పనిసరిగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటే ఎస్సీ ఎస్టీలకు వంద ఇంట్లలోపు ఉచిత కరెంటు వస్తుందని వారికి భట్టి విక్రమార్క వివరించారు.

# దీన్ని రోజూ 10 గ్రాములు తింటే, మీ పొట్ట త్వరగా బరువు తగ్గుతుంది



ఈరోజు చాలా మంది పొట్ట వల్ల ఎక్కువగా కలత చెందుతున్నారు. వయసు పెరిగే కొద్దీ చిన్నవయసులో మనం తినే ఆహార పదార్థాల ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకుంటాం. చిన్న వయసులో మనం తినే ఆహారాల పర్యవసానమే బొడ్డు. దీనికి తోడు ఈ రోజుల్లో చాలా మంది కూర్చుని పని చేయడం వల్ల శరీరానికి తగినంత పని ఇవ్వకపోవడం, ఆహారంలో కొవ్వులు పొత్తికడుపులో పేరుకుపోయి పొట్ట వచ్చేలా చేస్తున్నాయి. కొవ్వు నిల్వలు పొట్టను అసహ్యంగా మార్చడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు మరియు అధిక రక్తపోటు వంటి అనేక తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతాయి. కాబట్టి ఈ సమస్యల నుంచి తప్పించుకోవాలంటే ముందుగా పొట్ట తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. మీరు పొట్ట కొవ్వును తగ్గించుకోవాలనుకుంటే, అనేక మార్గాలు ఉన్నాయి. అవి.. బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడే 4 సాధారణ మార్గాలు పొట్ట కొవ్వును తగ్గించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. అవయవాలకు కొద్దిగా కొవ్వు మద్దతు చాలా అవసరమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ ఆ కొవ్వులు శరీరంలో ఎక్కువగా ఉన్నప్పుడు శరీరంలో వ్యాధులకు నిలయంగా మారుతుంది. కాబట్టి మీరు శరీరంలోని అధిక కొవ్వును తగ్గించుకోవడానికి క్రింది కొన్ని సాధారణ మార్గాలను అనుసరిస్తే, మీరు పొట్టలోని కొవ్వును కోల్పోవచ్చు మరియు ప్రమాదకరమైన వ్యాధుల ప్రభావాల నుండి బయటపడవచ్చు. 'ఇది' మీ స్పెర్మ్ సంఖ్యను పెంచి, గర్భం దాల్చడానికి సహాయపడే మసాలా...! రోజూ 10 గ్రాముల ఫైబర్ తీసుకోండి నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒక వ్యక్తి ప్రతిరోజూ 10 గ్రాముల కరిగే ఫైబర్ తీసుకోవడం ద్వారా బొడ్డు కొవ్వును సులభంగా తగ్గించవచ్చు. ఈ కరిగే ఫైబర్ పొందడానికి ప్రతిరోజూ 2 యాపిల్స్ లేదా ఒక కప్పు పచ్చి కాయధాన్యాలు / పచ్చి బఠానీలను తినండి. అయితే పొట్టలోని కొవ్వును ఏ ఆహారం కూడా క్షణాల్లో కరిగించదని గుర్తుంచుకోవాలి. సహజ పద్ధతిలో బొడ్డు కొవ్వును తగ్గించడానికి సహనం మరియు సరైన వైఖరి అవసరం. :'టమోటా ఫీవర్' అంటే ఏమిటి? దీని లక్షణాలు, చికిత్స విధానాలేంటో తెలుసుకోండి.. 20 నిమిషాల వ్యాయామం తప్పనిసరి మీరు పొట్ట కొవ్వును తగ్గించుకోవాలనుకుంటే, ప్రతిరోజూ కనీసం 20 నిమిషాల వ్యాయామం చేయండి. అది కూడా ఆ వ్యాయామం చెమటను బయటకు పంపి శరీరంలోని చాలా భాగాలను పని చేసేలా ఉండాలి. ఈ రకమైన వ్యాయామం జుంబా, ఫుట్‌బాల్, స్విమ్మింగ్ లేదా కార్డియో వ్యాయామాలలో అందుబాటులో ఉంటుంది. టీ తాగేటప్పుడు వీటిలో ఒకటి తింటే చాలా ప్రమాదాల నుంచి బయటపడొచ్చు...! 7-8 గంటల నిద్ర ఒక వ్యక్తికి తక్కువ నిద్ర వచ్చినప్పుడు, వారి జీవక్రియ మందగిస్తుంది మరియు శరీరంలో కొవ్వులు వేగంగా పేరుకుపోతాయి. కాబట్టి పొట్ట తగ్గాలంటే రోజూ 7-8 గంటలు నిద్రపోవాలి. బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించుకోవడానికి నిద్ర ఒక్కటే సరిపోదు, అది కూడా చాలా అవసరం. ఒత్తిడిని నివారించండి ప్రతి ఒక్కరి జీవితంలో ఒత్తిడి ఉంటుంది. కానీ బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవాలంటే ఒత్తిడి స్థాయిని అదుపులో ఉంచుకోవాలి. ఎందుకంటే ఒక వ్యక్తి పొట్ట కొవ్వుగా మారడానికి ఒత్తిడి కూడా ఒక కారణం. ఈ ఒత్తిడిని తగ్గించుకోవడానికి మీరు ధ్యానం చేయవచ్చు, యోగా చేయవచ్చు, కుటుంబం లేదా స్నేహితులతో సమయం గడపవచ్చు లేదా నిపుణుల సహాయం తీసుకోవచ్చు. అల్లం-నిమ్మ పానీయం అల్లం ముక్కను పౌడర్‌గా తరిగి, మిక్సీ జార్‌లో వేసి, అందులో ఒక టంబ్లర్ నీరు పోసి, బాగా గ్రైండ్ చేసి టంబ్లర్‌లో వడకట్టి, అలాగే ఒక టీస్పూన్ నిమ్మరసం మరియు 1/2 టీస్పూన్ జీలకర్ర పొడి కలపాలి. మరియు త్రాగండి. బరువు తగ్గించే కాఫీ ఒక కప్పు వేడి నీటిలో ఒక టీస్పూన్ ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్ వేసి బాగా మిక్స్ చేసి, అందులో 1 టీస్పూన్ ఫ్లాక్స్ సీడ్ పౌడర్ వేసి పైన కొద్దిగా డార్క్ చాక్లెట్ చిలకరిస్తే పొట్ట తగ్గుతుంది. పుదీనా గ్రీన్ టీ ఒక పాత్రలో కప్పు నీరు పోసి మరిగించి, అందులో 5-7 పుదీనా ఆకులను వేసి 5 నిమిషాలు ఉడకనివ్వండి, కొద్దిగా గ్రీన్ టీ ఆకులను వేసి 10 నిమిషాలు మూతపెట్టి తర్వాత వడగట్టి త్రాగాలి. లేత కొబ్బరి నీళ్ళు ఒక కప్పు పైనాపిల్ జ్యూస్‌లో ఒక కప్పు యువనీరు మరియు 1/2 టీస్పూన్ సోంపు పొడి మరియు 1 చిటికెడు బ్లాక్ సాల్ట్ కలపండి మరియు వెంటనే త్రాగాలి. ఇలా రోజూ తాగితే శరీర ఉష్ణోగ్రత తగ్గి పొట్ట కూడా తగ్గిపోతుంది. నిమ్మ నీరు 1 కప్పు గోరువెచ్చని నీటిలో 1 నిమ్మరసం మరియు 1 టేబుల్ స్పూన్ తేనె కలపండి మరియు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో త్రాగడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది.

# కొత్తిమీర-నిమ్మరసం; ఎలాంటి డార్క్ స్కిన్ అయినా మెరిసేలా చేస్తుంది

అందం సంరక్షణ విషయంలో అనేక సవాళ్లు ఉన్నాయి. అయితే అలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి మనం ఇంట్లోనే చేయగలిగే కొన్ని పనులు ఉన్నాయి. మన చర్మం ఇప్పుడు అందంగా కనిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. చీజ్, వేయించిన మరియు ప్రాసెస్ చేసిన, మేము ఇంట్లో ప్రతిదీ తింటాము మరియు దాని ప్రభావాలు మన చర్మంపై స్పష్టంగా కనిపిస్తాయి. ఇప్పుడు మనము దానిపై తగినంత శ్రద్ధ చూపాలి, చివరకు దాని గురించి ఏదైనా చేయాల్సిన సమయం వచ్చింది.కానీ మీరు చేసే ప్రతి ఈవెంట్‌ను దాటవేయమని మేము మిమ్మల్ని అడగము. అయితే, మీరు మీ ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన పదార్థాలను పరిచయం చేయడం ద్వారా ప్రారంభించవచ్చు; ఉదాహరణకు, ఈ కొత్తిమీర మరియు నిమ్మరసం. ఇది చర్మానికి యవ్వనాన్ని మరియు సౌందర్య సంరక్షణ ప్రయోజనాలను అందిస్తుంది.కొత్తిమీర+నిమ్మకాయ, యవ్వన చర్మానికి అద్భుతమైన కలయికఈ రిఫ్రెష్, జింగీ గ్రీన్ జ్యూస్ యాంటీఆక్సిడెంట్లతో పాటు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండి ఉంది. నిమ్మ మరియు కొత్తిమీర రెండింటిలో విటమిన్ సి ఉంటుంది, ఇది ఫ్రీ రాడికల్ యాక్టివేషన్‌తో పోరాడటానికి సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఫ్రీ రాడికల్ యాక్టివిటీ అనేది శరీరంలో సంభవించే ప్రమాదకరమైన చైన్ రియాక్షన్ మరియు చాలా ఆక్సీకరణ ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది కణాల అకాల వృద్ధాప్యానికి కారణమవుతుంది మరియు చర్మం నిస్తేజంగా మరియు ముడతలు పడేలా చేస్తుంది. వేసవిలో మామిడి పండ్లు అందాన్ని ఎలా మెరుగుపరుస్తాయో తెలుసా..?వేసవిలో మామిడి పండ్లు అందాన్ని ఎలా మెరుగుపరుస్తాయో తెలుసా..?కొత్తిమీరలో పోషకాలు పుష్కలంగా ఉంటాయిగ్రీన్ జ్యూస్‌లు వాటి బరువు తగ్గడం మరియు డిటాక్స్ ప్రయోజనాల కోసం కూడా ట్రాక్షన్ పొందుతున్నాయి. మాక్రోబయోటిక్ న్యూట్రిషనిస్ట్ మరియు హెల్త్ కోచ్ శిలాప్ అరోరా ప్రకారం, "ఒక సాధారణ, ఇంట్లో తయారుచేసిన ఆకుపచ్చ రసం స్పాంజిలాగా పని చేస్తుంది మరియు మీ సిస్టమ్‌ను లోపల నుండి శుభ్రపరుస్తుంది. మనందరికీ తెలిసినట్లుగా, శుభ్రపరిచిన వ్యవస్థ స్పష్టమైన చర్మాన్ని కూడా కలిగిస్తుంది. ఈ కాలంలో, మనకు ఎక్కడ ఉంది. ప్రతిరోజూ కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి మరియు అన్ని రకాల జంక్‌లను తినడానికి, ఎప్పటికప్పుడు డిటాక్స్ చేయడం మంచిది. అంతేకాకుండా, ఈ డిటాక్స్ జ్యూస్‌లు వాటి తక్కువ క్యాలరీ కారణంగా బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి." మరింత అందంగా కనిపించాలంటే.. ఇవి ఫాలో అవ్వండి...అమ్మ మరింత అందంగా కనిపించాలంటే.. ఇవి ఫాలో అవ్వండి...చర్మంపై యవ్వనంకొత్తిమీర ఆకులు మరియు నిమ్మరసం సౌందర్య సంరక్షణ పరంగా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. తాజా మరియు జింక్ ఆకుపచ్చ రసం. కొత్తిమీర మరియు నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఫ్రీ రాడికల్ యాక్టివిటీ అనేది మన శరీరంలో జరిగే ప్రమాదకరమైన చైన్ రియాక్షన్. ఇది కణాల అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది మరియు చర్మం నిస్తేజంగా మరియు ముడతలు పడేలా చేస్తుంది. వీటిని నివారించడంలో ప్రయోజనాలు మీ ఆరోగ్యానికి గొప్పగా సహాయపడతాయి. అలాగే అందం సంరక్షణ మీ జీవితంలో అత్యంత సహాయకారిగా ఉంటుంది.కానీ మంచి డిటాక్స్ జ్యూస్ మీ ఆరోగ్యానికి కూడా మంచిది. అందువల్ల, ఈ డిటాక్స్ రసం అటువంటి పరిస్థితులకు చికిత్స చేయడానికి మరియు రంగు కోసం అద్భుతమైనది. కొత్తిమీర మరియు నిమ్మరసంతో జ్యూస్ ఎలా తయారు చేయాలిఈ నూనెలతో వృద్ధాప్యానికి గుడ్ బై చెప్పవచ్చు..ఈ నూనెలతో వృద్ధాప్యానికి గుడ్ బై చెప్పవచ్చు..కావల్సినవి:1 కప్పు తాజా కొత్తిమీర ఆకులు1 టేబుల్ స్పూన్ నిమ్మరసంఅవసరమైనంత నీరుతయారు చేయు పద్ధతితయారు చేయు పద్ధతి1. బ్లెండర్ లో కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి, అవసరమైనంత నీరు పోసి మెత్తగా కలపాలి.2. స్థిరత్వం మీ ఇష్టానికి చాలా చిక్కగా అనిపిస్తే, ఎక్కువ నీరు వేసి మళ్లీ కలపండి. మీకు కావాలంటే, మీరు తాగడానికి ముందు చిటికెడు చాట్ మసాలాను కూడా జోడించవచ్చు. ఈ పచ్చి రసాన్ని రోజూ తాగండి, మీలో మార్పు చూడండి.చర్మ రంగును పెంచుతుందిచర్మ రంగును మెరుగుపరచడం తరచుగా మీ ఆహారం ద్వారా జరుగుతుంది. ఇది మీ ఆరోగ్యానికి కూడా మంచిది. నిమ్మకాయ మరియు కొత్తిమీర రసాన్ని కూడా ప్రతిరోజూ సేవించడం వల్ల సౌందర్య సంరక్షణకు ఉపయోగపడుతుంది. ఇది మీకు ఉత్తమ ప్రయోజనాలను అందిస్తుంది అలాగే మీ శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఈ జ్యూస్ తాగితే టాక్సిన్స్ పోతాయి.





# టమోటా ఫీవర్' అంటే ఏమిటి? దీని లక్షణాలు, చికిత్స విధానాలేంటో తెలుసుకోండి..

అసలే కరోనా మహమ్మారి పూర్తిగా కనుమరుగు కాలేదని బాధపడుతుంటే.. మరో మహమ్మారి మన దేశంలోకి చొచ్చుకొచ్చేసింది.ఈ కొత్త రకం వైరస్ కు 'టమోటా ఫీవర్' లేదా 'టమోటా ఫ్లూ'గా నామకరణం చేశారు. కేరళ రాష్ట్రంలోని కొల్లాం నగరంలో దాదాపు 82 కేసులు నమోదైనట్టు గుర్తించారు. ఇప్పటివరకు ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కేసులు నమోదు కాలేదు. కేవలం కేరళలో మాత్రమే రోజురోజుకు పెరుగుతూ అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ఈ మహమ్మారి గురించి జోరుగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇంతకీ ఇది అంటు వ్యాధా? కాదా? ఎది ఎలా వ్యాప్తి చెందుతుందనే విషయాలను తెలుసుకునే ప్రయత్నంలో ఆరోగ్య శాఖాధికారులు మునిగిపోయారు. ఈ సందర్భంగా టమోటా ఫీవర్ అంటే ఏమిటి? దీని లక్షణాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాలేంటనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...టీ తాగేటప్పుడు వీటిలో ఒకటి తింటే చాలా ప్రమాదాల నుంచి బయటపడొచ్చు...!టమోటా ఫీవర్ అంటే?టమోటా ఫీవర్ నే టమోటా ఫ్లూ అని కూడా పిలుస్తారు. ఇది ఒక వైరల్ ఇన్ఫెక్షన్. ఈ మహమ్మారి ఎక్కువగా చిన్నారుల్లో ప్రభావం చూపుతుంది. 'టమోటా ఫీవర్' వచ్చిన పిల్లల్లో చర్మంపై ఎర్రటి దద్దుర్లు, బొబ్బలు వస్తున్నాయి. అంతేకాదు చిన్నారులు డీహైడ్రేషన్ గురవుతున్నారు. టమోటా ఫీవర్ అని పేరు రావడానికి ప్రధాన కారణం చర్మంపై వచ్చే బొబ్బలు ఎర్రగా గుండ్రగా ఉండటం, పొక్కులు ఉంటాయి. అవి టమోటాల రూపంలో ఉంటాయని, అందుకే వీటికి ఆ పేరు వచ్చిందని నిపుణులు చెబుతున్నారు.టమోటా ఫీవర్ లక్షణాలు..టమోటా ఫీవర్ వచ్చిన చిన్నారులకు జ్వరం ఎక్కువగా ఉంటుంది. వారికి బాడీ పెయిన్స్, కీళ్ల నొప్పులు కూడా పెరుగుతాయి. విపరీతంగా అలసిపోవడం, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, కొందరిలో బొబ్బలు రావడం వంటివి జరుగుతాయి. డీహైడ్రేషన్ కారణంగా నోటిలో చికాకుగా ఉంటుంది. చేతులు, మోకాళ్లు, పిరుదుల భాగంలో రంగు మారిపోతుంది.హస్త ప్రయోగం సమయంలో స్త్రీ, పురుషులిద్దరూ చేసే పెద్ద పొరపాట్లివే..!టమోటా ఫీవర్ వస్తే..చిన్నారులకు టమోటా ఫీవర్ వస్తే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ ను సంప్రదించాలి. ఈ ఫీవర్ వచ్చిన వారికి గోరువెచ్చని నీటిని తాగిస్తూ ఉండాలి. ముందుగా డీహైడ్రేషన్ బారి నుండి తప్పించాలి. బొబ్బలు, దద్దుర్లను పిండటం, గోకడం వంటివి చేయరాదు. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయించాలి.తీసుకోవాల్సిన జాగ్రత్తలు.టమోటా ఫీవర్ ప్రాణాంతకం కాదని, చికిత్స ద్వారా నయం చేయొచ్చని ఆరోగ్య శాఖాధికారులు చెబుతున్నారు. ఈ వైరస్ రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మీరు పరిశుభ్రతను పాటిస్తూ.. మీ చిన్నారులను కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వైరస్ సోకిన వ్యక్తితో సన్నిహిత సంబంధాన్ని నివారించాలి. వీలైనంత ఎక్కువ కాలం గోరువెచ్చని నీటిని తాగండి. స్నానం చేయడానికి కూడా గోరు వెచ్చని నీటినే వాడండి.



# చర్మంపై ముదురు మచ్చలు ఎక్కువగా ఉండటానికి కారణాలు ఇలా ఉన్నాయి

చర్మ సమస్యలు మనల్ని చాలా రకాలుగా ప్రభావితం చేస్తాయి. అయితే వీటిలో ఆత్మవిశ్వాసాన్ని కూడా దెబ్బతీసే సంక్షోభాలు తరచుగా ఉంటాయి. చర్మ సమస్యల విషయానికి వస్తే, బ్లాక్ హెడ్స్ చాలా సాధారణ చర్మ సమస్యలలో ఒకటి. సూర్యకాంతి నుండి జన్యుశాస్త్రం వరకు దీనికి కారణమయ్యే అనేక అంశాలు ఉన్నాయి. మన జన్యువులను మార్చలేము కాబట్టి, మొత్తం పాయింట్ మనల్ని మనం సరిగ్గా చూసుకోవడమే. అందువల్ల, దానిని నివారించడానికి ఏమి చేయాలో తెలుసుకోవడం ముఖ్యం. కొన్నిసార్లు డార్క్ స్పాట్‌లకు చికిత్స చేయడంపై దృష్టి సారించే వ్యక్తులు ఎలాంటి ప్రయోగాలకు నిలబడతారు. కానీ కొన్నిసార్లు ఇది కొంచెం ఇబ్బందిని కలిగిస్తుంది. బ్లాక్ స్పాట్ యొక్క కారణాన్ని గుర్తించడం మొదటి దశ. మీరు దాని గురించి తెలుసుకోవాలి మరియు పరిష్కారం కనుగొనాలి. కాబట్టి, చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కారణాలు ఏమిటో మనం చూడవచ్చు. మరింత తెలుసుకోవడానికి చదవండి. ఎఎ ఇండోర్ లైట్లు అది నిజం. అయితే ఇలాంటి పరిస్థితుల్లో తెలుసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయి. కొంతమందికి ఇది తెలుసు, కానీ ఇండోర్ లైట్లకు గురికావడం వల్ల చీకటి మచ్చలు ఏర్పడతాయి. ఎందుకంటే కనిపించే కాంతి లేదా ఫ్లోరోసెంట్ కాంతి చర్మం యొక్క హైపర్పిగ్మెంటేషన్‌ను ప్రభావితం చేస్తుంది. కంప్యూటర్లు, టీవీలు మరియు స్మార్ట్‌ఫోన్‌లలో కూడా ఈ రకమైన కాంతి ఉంటుంది. దీన్ని నివారించడానికి, మీ చర్మ సంరక్షణ దినచర్యను ప్రారంభించేటప్పుడు మీరు ప్రతిరోజూ సన్‌స్క్రీన్‌ను అప్లై చేయాలి. మగవారి ముఖంలో మొటిమలను వెంటనే మాయమయ్యేలా చేసే తులసి మహిమలు...! మొటిమలను తొలగిస్తుంది చర్మానికి చికాకు కలిగించే మొటిమను చూడటం తరచుగా మీ విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. చాలా మంది దీనిని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తారు, కానీ అలా చేయకుండా ఉండటం చాలా ముఖ్యం. ఇది తరచుగా చర్మంపై నల్లటి మచ్చలను కలిగిస్తుంది. మొటిమలను ఎలా వదిలించుకోవాలో తెలుసుకోవడం మొదటి దశ. ఇది మీ చర్మానికి సమస్య కాకూడదని గమనించడం ముఖ్యం. మొటిమలు, మచ్చల నివారణకు ఈ 5 ఆయుర్వేద మూలికలతో గుడ్ బై చెప్పండి! సన్‌స్క్రీన్‌ను నివారించండి చాలా మంది బయటకు వెళ్లేటప్పుడు మాత్రమే సన్‌స్క్రీన్ వాడుతుంటారు. కానీ చాలా సందర్భాలలో కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఎందుకంటే బీచ్‌కి వెళ్లేటప్పుడు సన్‌స్క్రీన్ ధరించడం అందరికీ తెలిసిన విషయమే. మనలో కొందరికి సన్‌స్క్రీన్ ప్రతిరోజూ (ఇంట్లో కూడా) ఉపయోగించాలని తెలుసు. సన్‌స్క్రీన్‌ని ప్రతి 2 గంటలకు వాడాలి. సూర్యరశ్మి వల్ల చాలా నల్ల మచ్చలు ఏర్పడతాయని పరిగణనలోకి తీసుకుంటే, ఉదయాన్నే సన్‌స్క్రీన్ అప్లై చేయవచ్చు. మీ కాళ్లూ చేతులు నల్లగా ఉంటే ఈ చిట్కాలు చాలు అందంగా తయారవ్వడానికి...! నిమ్మకాయను ఉపయోగించడం అయితే నిమ్మకాయను ఎందుకు వాడాలి అంటే చర్మానికి మేలు చేస్తుంది. కానీ నిమ్మకాయను ఈ ప్రయోజనం కోసం ఉపయోగించినప్పుడు, సూర్యుని రేడియేషన్తో కలిపినప్పుడు, నిమ్మరసం నిజానికి నల్ల మచ్చలను తొలగిస్తుంది. లేదా వాటిని మరింత దిగజార్చండి. దీనిని నివారించడానికి, నిమ్మరసంతో మీ చర్మాన్ని ఎల్లప్పుడూ శుభ్రంగా కడగాలి. లేదంటే మరింత ప్రమాదకరం. గర్భం గర్భధారణ సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ గర్భధారణ సమయంలో హార్మోన్ల మార్పులు చాలా సహజం. ఈ హార్మోన్ల మార్పులను "సమీపత" లేదా "గర్భధారణ ముసుగు" అని పిలుస్తారు. అదృష్టవశాత్తూ, గర్భం దాల్చిన తర్వాత ఈ నల్ల మచ్చలు మాయమవుతాయి. ఇది మరింత దిగజారకుండా నిరోధించడానికి, ఎల్లప్పుడూ సన్‌స్క్రీన్ ధరించండి. ఇప్పుడు చర్మంపై నల్లటి మచ్చలు ఏర్పడినప్పుడు కొంచెం జాగ్రత్తలు తీసుకోవాలి. ఇటువంటి పరిస్థితులకు చాలా ప్రాముఖ్యత ఇవ్వాలి.



# ఒడిశా రైలు ప్రమాద బాధితులకు ధోనీ 60 కోట్లు డొనేట్ చేశాడా ?




భువనేశ్వర్: ఒడిశాలో జరిగిన రైలు దుర్ఘటన విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో 275 మంది మృతిచెందారు. అయితే రైలు ప్రమాద బాధితులకు సెలబ్రిటీలు, క్రికెటర్లు భారీ ఎత్తున విరాళాలు ఇస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన కెప్టెన్ ధోనీ ఒడిశా రైలు బాధితులకు 60 కోట్లు డొనేట్ చేసినట్లు వాట్సాప్‌తో పాటు ఇతర ప్లాట్‌ఫామ్‌ల్లో మెసేజ్ ఫార్వర్డ్ అవుతోంది. అయితే ఆ మెసేజ్ బోగస్ అని తేలింది. ఒడిశా రైలు ప్రమాద బాధితులకు ధోనీ ఎటువంటి విరాళం ఇవ్వలేదని తేల్చారు.టెలిగ్రాం, వాట్సాప్‌తోపాటు ఇతర సోషల్ మీడియా అకౌంట్లలో ఫేక్ మెసేజ్ తిరుగుతున్నట్లు నిర్ధారించారు. విరాట్ కోహ్లీ 30 కోట్లు డొనేట్ చేసినట్లు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వార్తల్లోనూ నిజం లేదని ఒడిశా పోలీసులు తెలిపారు. ఫేక్ ట్వీట్లతో రైలు ప్రమాద ఘటన పట్ల మతం కోణాన్ని జోడిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫేక్ మెసేజ్‌లను ఎవరూ ఫార్వర్డ్ చేయవద్దు అని పోలీసులు తె లిపారు. వదంతులు వ్యాపించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# మనసున్న మారాజు వీరేంద్ర సెహ్వాగ్.. ఒడిశా రైలు ప్రమాద బాధిత పిల్లలకు..!





టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నాడు.మైదానంలో బౌలర్ల పాలిట సింహస్వప్నమైన వీరూ.. దయాగుణం చాటే విషయంలో తోటి క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచాడు. గతంలో చాలా సందర్భాల్లో ఆపదలో ఉన్నవారికి తానున్నానంటూ భరోసా ఇచ్చిన ఈ నజఫ్‌ఘడ్ నవాబ్.. తాజాగా కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలబడాలని నిర్ణయించుకున్నాడు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలకు సెహ్వాగ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉచిత విద్యతో పాటు ఫ్రీ బోర్డింగ్ సదుపాయాలు కల్పిస్తానని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. సెహ్వాగ్ తీసుకున్న ఈ నిర్ణయంపై యావత్ నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరూపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వందలు, వేల కోట్లు సంపాదిస్తే రాజు కాలేడు.. కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకున్నప్పుడే నిజమైన రాజు అవుతాడంటూ కామెంట్స్ చేస్తున్నారు.మైదానంలో బౌలర్ల పట్ల కఠినంగా ఉండే సెహ్వాగ్.. నిజ జీవితంలో ఇంతా దయాగుణం కలిగి ఉండటాన్ని చూసి జనాలు ఇతన్ని మనసున్న మహారాజు అంటూ కీర్తిస్తున్నారు. సెహ్వాగ్‌ను చూసైనా తోటి క్రీడాకారులు రైలు ప్రమాద బాధితులకు తోచిన సాయం చేయాలని సూచిస్తున్నారు. కాగా, సెహ్వాగ్ కరోనా సమయంలో కూడా ఇబ్బందుల్లో ఉన్న చాలా మందికి సాయం చేశాడు. ప్రతి శీతాకాలంలో ఈ మనసున్న క్రికెటర్ ఢిల్లీ వీధుల్లో చలికి వణికిపోయే వారికి దుప్పట్లు, స్వెటర్లు అందిస్తుంటాడు.ఓ వింటర్ అతను తన స్వెటర్‌ను సైతం? వేలం వేసి, దాంతో వచ్చిన డబ్బును పేదల కోసం వినియోగించాడు. అంతే కాదు, ప్రమాదాలు, విపత్తుల సమయంలో కూడా సెహ్వాగ్ తక్షణమే స్పందిస్తుంటాడు. వీరూ భాయ్.. బయటి ప్రపంచానికి తెలియకుండా చాలా గుప్త దానాలు చేశాడని అతనికి తెలిసిన వారంటుంటారు. కేవలం సంపాదన మాత్రమే తెలిసిన నేటి తరం క్రీడాకారుల్లో సెహ్వాగ్ ఓ ఆణిముత్యమని వేనోళ్లు కీర్తిస్తున్నాయి.ఇదిలా ఉంటే, 44 ఏళ్ల సెహ్వాగ్ 1999లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి 2013లో రిటైరయ్యాడు. ఈ మధ్యలో అతను 104 టెస్ట్‌లు, 251 వన్డేలు, 19 టీ20లు ఆడాడు. ఇందులో మొత్తంగా 17253 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, వన్డేల్లో 15 సెంచరీలు సెహ్వాగ్ ఖాతాలో ఉన్నాయి. సెహ్వాగ్ పేరిట టెస్ట్‌ల్లో 3 డబుల్ సెంచరీలు, 2 ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. తన టైమ్‌లో వీరూ అరివీర భయంకరులైన బౌలర్లకు ముచ్చెమటలు పట్టించాడు.

# ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్.. ఆ జట్టులో రిషభ్ పంత్‌కు స్థానం!

డబ్ల్యూటీసీ (చిఅ) టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. గత రెండేళ్లలో (డబ్ల్యూటీసీ 2021-2023) బాగా రాణించిన వివిధ దేశాల ఆటగాళ్లతో తమ బెస్ట్ ఎలెవన్‌ను రూపొందించింది.ఈ జట్టులో ముగ్గురు భారత ఆటగాళ్లకు చోటు దక్కింది. అయితే.. బ్యాటింగ్‌లో ఒక్కరికీ అవకాశం దక్కలేదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, ఛెతేశ్వర్ పుజారాలలో ఒక్కరు కూడా ఈ జాబితాలో లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. స్పిన్, ఆల్‌రౌండర్ల కోటాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లకు చోటు కల్పించింది. రోడ్డు ప్రమాదంలో గాయపడటానికి ముందు టెస్టుల్లో సంచలన బ్యాటింగ్‌తో అలరించిన రిషభ్ పంత్ (ఖీతిబష్ట్రజీఎష్ట్ర ఖజీనిబి)ను వికెట్ కీపర్‌గా ఎంచుకుంది. 2022 డిసెంబర్ చివరిలో పంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో తర్వాత జరిగిన పలు వన్డే, టీ20 సిరీస్‌లతోపాటు బోర్డర్-గావస్కర ట్రోఫీలోనూ పంత్ ఆడలేదు. ప్రస్తుతం కోలుకుంటున్న రిషభ్ ఇటీవల ముగిసిన ఐపీఎల్-16 సీజన్‌కూ దూరంగా ఉన్నాడు.క్రికెట్ ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు పాట్ కమిన్స్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా (ఆసీస్), డిమిత్ కరుణరత్నె (శ్రీలంక)లను తీసుకుంది. బాబర్ అజామ్ (పాకిస్థాన్)కు మూడో స్థానంలో, జో రూట్ (ఇంగ్లాండ్)కు నాలుగో స్థానంలో అవకాశం కల్పించింది. దూకుడైన బ్యాటింగ్‌తో విరుచుకుపడుతున్న ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా)ను ఐదో స్థానంలో తీసుకుంది. ఫాస్ట్ బౌలర్ల కోటాలో పాట్ కమిన్స్ (ఆసీస్), జేమ్స్ అండర్సన్ (ఇంగ్లాండ్), కగిసో రబాడ (సౌతాఫ్రికా)లను తీసుకుంది. ఇదిలా ఉండగా.. బుధవారం (జూన్ 7) నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ (చిఅ ఈతినిజీశ్రీ) ప్రారంభంకానుంది. లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా జరిగే ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌లో భారత్, ఆసీస్ తలపడనున్న విషయం తెలిసిందే.ఉస్మాన్ ఖవాజా, డిమిత్ కరుణరత్నె, బాబర్ అజామ్, జో రూట్, ట్రావిస్ హెడ్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, రవిచంద్రన్ అశ్విన్, పాట్ కమిన్స్, జేమ్స్ అండర్సన్, కగిసో రబాడ.




# కేఎస్ భరత్‌పై నమ్మకం లేదు..!



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్‌కు ముందు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ఓ విషయం పెద్ద సమస్యగా మారింది. ఫైనల్ మ్యాచ్‌లో వికెట్‌కీపర్‌గా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై వారు తలలు పట్టుకుని కూర్చున్నారు.ఈ విషయంపై విశ్లేషకులు, మాజీలు, అభిమానులు ఎవరికి తోచిన సలహాలు వారు ఇస్తున్నారు. అయినా మేనేజ్‌మెంట్ ఎటూ తేల్చుకోలేకపోతుంది.తాజాగా ఇదే విషయమై టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మరోసారి స్పందించాడు. తొలుత భారత వికెట్‌కీపర్‌గా కేఎస్ భరత్ బెటర్ అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన భజ్జీ.. తాజాగా తన యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ మాట మార్చాడు. భరత్‌తో పోలిస్తే ఇషాన్ కిషన్ బెటర్ ఆప్షన్ అవుతాడని అభిప్రాయపడ్డాడు. 4 మ్యాచ్‌ల్లో కేవలం 101 పరుగులు చేసిన భరత్‌పై అంత నమ్మకం కలగడం లేదని, అతని కంటే ధాటిగా బ్యాటింగ్ చేయగల ఇషాన్‌ను ఆడించడమే సమంజసమని అన్నాడు.ఇషాన్‌కు రిషబ్ పంత్‌లా అగ్రెసివ్‌గా ఆడే సామర్థ్యం ఉందని, అతను ఇంత వరకు టెస్ట్ అరంగేట్రం చేయలేదని కారణం చూపి ఆడించకపోతే టీమిండియాకే లాస్ అవుతుందని తెలిపాడు. పైగా ఇషాన్ ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో మంచి టచ్‌లో ఉన్నాడని, ఐదు, ఆరు స్థానాల్లో అతను బరిలోకి దిగితే రెండో కొత్త బంతితో ఆడుకుంటాడని పేర్కొన్నాడు. వికెట్‌కీపింగ్ విషయానికొస్తే తన ఓటు భరత్‌కే అయినప్పటికీ.. అందుకోసం ఓ బ్యాటర్‌ను కోల్పోలేమని చెప్పుకొచ్చాడు. ఫైనల్‌గా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు తన ఛాయిస్ ఇషానే అని చెప్పకనే చెప్పాడు. ఇదిలా ఉంటే, డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఓవల్ మైదానం వేదికగా జూన్ 7 నుంచి 11 వరకు జరుగనున్న విషయం తెలిసిందే.

# ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిపై వేటు..?




ఐపీఎల్ హిస్టరీలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు (రూ. 18.5 కోట్లు) సామ్ కర్రన్‌ను పంజాబ్ కింగ్స్ వదిలించుకోనుందా.. ? అంటే అవుననే సమాధానమే వినిపిస్తుంది.ఐపీఎల్-2023లో సామ్ కర్రన్ నుంచి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పంజాబ్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోనుందని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ విషయాన్ని ప్రముఖ వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా సైతం పరోక్షంగా సమర్ధించాడు.ఐపీఎల్ 2024 వేలానికి ముందు పంజాబ్.. కర్రన్‌ను తప్పక వదించుకోవాలని భావిస్తుంటుందని అన్నాడు. కర్రన్.. సీఎస్‌కే తరఫున ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు పంజాబ్ తరఫున ఆడలేదని, అతనిపై పెట్టిన పెట్టుబడికి కనీస న్యాయం కూడా చేయలేదని తెలిపాడు. టీ20 వరల్డ్‌కప్-2022లో కర్రన్ ప్రదర్శన చూసి పంజాబ్ యాజమాన్యం తొందరపడిందని , అతనిపై వెచ్చించిన సొమ్ముతో నలుగురు నిఖార్సైన ఆల్‌రౌండర్లను సొంతం చేసుకొని ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు.కర్రన్‌పై వెచ్చించిన సొమ్ములో పంజాబ్ కనీసం 50 శాతం కూడా రాబట్టలేకపోయిందని, అతనిపై భారీ అంచనాలే పంజాబ్‌ను వరుసగా తొమ్మిదో సారి ప్లే ఆఫ్స్‌కు చేరనీయకుండా చేశాయని తెలిపాడు. గత సీజన్‌లో కర్రన్‌కు కొత్త బాల్ అప్పజెప్పిన పంజాబ్.. అర్షదీప్‌కు అన్యాయం చేసిందని, అర్షదీప్ ఫెయిల్యూర్‌కు ఇదే ప్రధాన కారణమని పేర్కొన్నాడు. కొత్త బంతితో కర్రన్ అద్భుతంగా చేయగలిగినప్పటికీ... భారత పిచ్‌లు అందుకు సహకరించవని అన్నాడు. కాగా, గత ఐపీఎల్ సీజన్‌లో కర్రన్ 13 ఇన్నింగ్స్‌ల్లో 135.96 స్ట్రయిక్ రేట్‌తో 276 పరుగులు చేసి, 10 వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే.

# డబ్ల్యూటీసీ ఫైనల్.. ఐసీసీ నిబంధనలు ఏం చెబుతున్నాయి..?

ప్రపంచ టెస్టు క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక మహా సమరానికి వేళైంది. ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న చిఅ ఈతినిజీశ్రీ కోసం దిగ్గజ జట్లు భారత్, ఆస్ట్రేలియా ) సిద్ధమయ్యాయి.గత సీజన్‌లో ఫైనల్ వరకూ వెళ్లిన టీమ్‌ఇండియా.. ఈ సారి టైటిల్ గెలిచి.. భారత్‌కు ఐసీసీ ట్రోఫీల కరవును తీర్చాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ పోరు కోసం ఇరు జట్ల అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే.. ఐదు రోజుల పాటు జరిగే ఈ టెస్టు మ్యాచ్‌లో ఫలితం తేలక మ్యాచ్ డ్రాగా ముగిస్తే.. వర్షం వల్ల ఆట ఆగిపోతే.. పరిస్థితి ఏంటి? ఐసీసీ నిబంధనలు ఎలా ఉన్నాయి..?ఐదు రోజుల ఆటలో వర్షం వల్ల ఎక్కువ సమయం నష్టపోతే.. లేదా ఒక రోజు మొత్తం తుడిచిపెట్టుకుపోయినా ఆట ఆరో రోజైన రిజర్వ్‌డే కు వెళ్తుంది. ఈ ఫైనల్‌కు ఐసీసీ రిజర్వ్‌డేను కేటాయించిన విషయం తెలిసిందే.రిజర్వ్‌డే రోజూ ఆట సవ్యంగా సాగకపోయి.. మ్యాచ్ డ్రా అయితే.. ఇరు జట్లను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు.ఒకవేళ ఐదు రోజుల్లోనే మ్యాచ్ డ్రా గా ముగిస్తే.. భారత్, ఆస్ట్రేలియాను సంయుక్త విజేతగా ప్రకటిస్తారు.మ్యాచ్ టైగా ముగిసినా.. ట్రోఫీని ఇరు జట్లు పంచుకుంటాయి.ఇతర ఈవెంట్లలో అయితే.. ఇలాంటి సందర్భాల్లో బౌండరీ కౌంట్లు, సూపర్ ఓవర్లు, లీగ్ దశలో వారి ప్రదర్శన లాంటి వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. అయితే డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఇలా ఉండదు.మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించినప్పుడు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో ఎక్కువ సమయాన్ని కోల్పోయినప్పుడు మాత్రమే మ్యాచ్ రిజర్వ్‌డేకు వెళ్తుంది. కోల్పోయిన సమయాన్ని భర్తీ చేయడానికి, మ్యాచ్ విజేతను తేల్చేందుకు రిజర్వ్‌డేను ఉపయోగిస్తారు. వర్షం పడకపోతే.. మ్యాచ్ ఐదు రోజుల్లోనే ముగుస్తుంది.




# ఎస్.జె.సూర్య ప్రయోగం.. బొమ్మే కదా అని టచ్ చేశారో?



జూన్ 2023న విడుదలకు సిద్ధమవుతోంది. ఏడాది క్రితం తొలి ట్రైలర్ విడుదలైంది. ఇప్పుడు రెండో ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఆసక్తికరమైన రొమాంటిక్ థ్రిల్లర్ ఇదని ట్రైలర్ చెబుతోంది. ట్రైలర్ లో బొమ్మలు అమ్మే షాపులో పని చేసేవాడిగా వాటితో ప్రేమలో పడే యువకుడిగా ఎస్.జె సూర్య అభినయం ఆకట్టుకుంది. బొమ్మే కదా అని అపరిచితులు టచ్ చేస్తే ఇక ఏమైనా ఉందా? సూర్య కోపం నషాలానికి అంటుతుంది. అటుపై పరిణామాలు తీవ్రంగా మారతాయి. అయితే బొమ్మను టచ్ చేస్తేనే అతడు అంతగా ఎమోషనల్ అవుతున్నాడంటే దాని వెనక బలమైన కారణం ఏదైనా ఉండి తీరాలి. ఆ కారణమేంటో తెలుసుకోవాలంటే తెరపై సినిమా చూడాల్సిందే. ఎస్ఏ సూర్య తాను పనిచేసే దుకాణంలో బొమ్మను ప్రేమించే పాత్రను పోషించడం ఆసక్తిని కలిగించే ఎలిమెంట్. ప్రియా భవానీ శంకర్ ఒక బొమ్మ.. కానీ అమ్మాయిగా ప్రత్యక్షమవుతుంది.. ప్రియా భవానీ శంకర్ కి బొమ్మకు మధ్య ఉన్న సంబంధం ఏమిటి? ఆ బొమ్మను సురక్షితంగా ఉంచడానికి ఎస్ఏ సూర్య ఎంతవరకైనా వెళ్లేందుకు కారణమేంటి? అన్నది తెరపైనే చూడాలి.బొమ్మై ట్రైలర్ ను దర్శకుడు వెంకట్ ప్రభు ఈరోజు ఉదయం విడుదల చేశారు. 'దళపతి 68'లో విజయ్ ని డైరెక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నందున వెంకట్ ప్రభు పేరు మార్మోగుతోంది. అతడు బొమ్మై రెండవ ట్రైలర్ షేర్ చేసాడు. అలాగే ఈ ప్రయోగాత్మక సినిమాకి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారని థియేటర్లలో సినిమాని వీక్షించాలని ఎస్.జె.సూర్య కోరారు.

# బాలయ్య రవితేజ మధ్యలో లియో.. మళ్ళీ అదే సమస్య

ఈ మధ్య కాలంలో కొంత మంది బడా నిర్మాతలు తమ సొంత సినిమాలు థియేటర్లలోకి రానప్పుడు తమిళం ఇతర డబ్బింగ్ సినిమాలను థియేటర్లకు తీసుకురావడం ఫ్యాషన్ గా మారింది. ఇతర పెద్ద సినిమాలు ఉన్నప్పుడు ఈ డబ్బింగ్ సినిమాల విడుదల తలనొప్పిగా మారింది. గత సంక్రాంతికి ఇప్పటికే చూశాం కదా.... తెలుగు సినిమాలు వాల్తేరు వీరయ్య వీరసింహ రెడ్డి సినిమాలకు పోటీగా తమిళ సినిమా విజయ్ వారసుడు వచ్చింది. దీనితో థియేటర్ల కొరత సమస్య ఏర్పడింది.ఇప్పుడు మళ్లీ ఆ అలాంటి సమస్య వచ్చేలా ఉంది. అసలు విషయం ఏంటంటే....టాలీవుడ్ కు చెందిన ఒక పెద్ద నిర్మాత తమిళ సూపర్ స్టార్ విజయ్ రాబోయే చిత్రం లియో హక్కులను పొందేందుకు చర్చలు జరుపుతున్నారట.ఈ చిత్రం సూపర్ టాలెంటెడ్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతుంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా పాన్ ఇండియా లెవెల్ లో అక్టోబర్ 19 న విడుదల చేయనున్నారు. అఫీషియల్గా అనౌన్స్ చేయనప్పటికీ రెండు పెద్ద తెలుగు సినిమాలు అదే రోజున విడుదల కానున్నాయి.అవి ఎవరివో కావు .. వరుస హిట్స్ తో జోరు మీద ఉన్న బాలయ్య 108 మూవీ. దేనికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాకి భగవత్ కేసరి అనే టైటిల్ అనుకున్నట్లు టాక్. ఇక మరో సినిమా మాస్ మహరాజ్ రవితేజ నటించిన టైగర్ నాగేశ్వర రావు. ఈ రెండు సినిమాలు అదే సమయానికి విడుదల కానున్నాయి. మరి ఒకటి రెండు రోజులు గ్యాప్లో బోయపాటి శ్రీను రామ్ పోతినేని సినిమా కూడా ఇదే సీజన్లో వచ్చే అవకాశం ఉంది.ఇప్పుడు థియేటర్లపై నియంత్రణ ఉన్న ఈ పెద్ద నిర్మాత విజయ్ లియో హక్కులు తీసుకుంటే .. మళ్ళీ అదే సమస్య తలెత్తే అవకాశముందని తెలుస్తోంది. డబ్బింగ్ చిత్రాలను తీసుకురావడానికి ఈ నిర్మాతలు ఎందుకు నైతికత కోల్పోయారని చాలా మంది మండి పడుతున్నారు. ఎందుకంటే ఆ ప్రాజెక్టు స్థానిక సినిమాల వసూళ్లను దెబ్బ తీస్తాయి.అయితే ఈ రోజుల్లో తెలుగు సినిమాలు కూడా పాన్-ఇండియా విడుదలకు వెళ్తునందున తమిళ లియోను ఆపలేమని అంటున్నారు. ఇక ఏం జరుగుతుందో చూడాలి.



# డబ్బు పొదుపు పై పటౌడీ యువరాణి ఆదర్శం



వేల కోట్ల సంస్థానం.. ఆస్తులు కలిగి ఉన్న పటౌడీ కింగ్ సైఫ్ అలీఖాన్ కుమార్తె సారా అలీఖాన్ డౌన్ టు ఎర్త్ స్వభావం గురించి తెలిసిందే. విమానాశ్రయంలో తన బ్యాగుల్ని తనే మోసుకుని వెళుతుంది కానీ సెక్యూరిటీకి పని చెప్పదు. తనతో సెల్ఫీలు ఫోటోల కోసం వచ్చే వారిని ఎంతో గౌరవిస్తుంది. అభిమానులను చిరునవ్వుతో పలకరిస్తుంది. ఒక గొప్ప వ్యక్తిత్వానికి ఇవి మాత్రమే సరిపోతాయా?తెలుసుకునే కొద్దీ పటౌడీ యువరాని సారా అలీఖాన్ లో ఉన్న క్వాలిటీస్ నేటి యువతరానికి స్ఫూర్తి. అనవసరమైన ఖర్చులు చేయకుండా ఎలా బ్యాలెన్స్ చేయాలో కూడా సారా నుంచి నేర్చుకోవచ్చు. తనకు కోట్లలో ఆస్తులు ఉన్నాయని అనవసరమైన ఖర్చులు చేసేందుకు సారా వ్యతిరేకి. అంతెందుకు తన తల్లిగారు 1600 విలువ చేసే టవల్ కొనుక్కున్నారని తనతో వాదనకు దిగిన తత్వం సారాలో బయటపడింది.అంత అవసరం ఏం ఉంది? అనే స్వభావం తనకు ఉందని 'జరా హాట్కే జరా బచ్కే' సహనటుడు విక్కీ కౌశల్ వెల్లడించారు. అతని సహనటి సారా అలీ ఖాన్ ఖర్చుల విషయంలో ఎంత పొదుపుగా ఉంటారో వర్ణించిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. సారా సాధ్యమైనప్పుడల్లా అనవసరమైన ఖర్చులకు దూరంగా ఉండటానికి మొగ్గు చూపుతుందని విక్కీ అన్నారు.ఇటీవలి అబుదాబి పర్యటనలో సారా మొబైల్ రోమింగ్ సేవలకు సభ్యత్వాన్ని నిలిపివేసింది. బదులుగా తన హెయిర్ స్టైలిస్ట్ సహా ఇతరుల నుండి అరువు తెచ్చుకున్న హాట్ స్పాట్ లపై ఆధారపడింది. ఎందుకిలా చేస్తున్నారు? అని ప్రశ్నిస్తే.. "బిల్ నెలవారీ మాత్రమే వస్తుంది. నేను ఇక్కడ ఒక రోజు మాత్రమే ఉంటాను కాబట్టి నాకు దాని అవసరం లేదు! " అని ఖరాకండిగా చెప్పేసింది.ది కపిల్ శర్మ షోలో తమ సినిమా ప్రమోషన్ సందర్భంగా జరిగిన ఒక సంఘటనను విక్కీ కౌశల్ వివరించారు. ఆర్థిక సంయమనం అవసరమని నొక్కి చెబుతూ రూ.1600 ఖరీదు చేసే టవల్ కొనుగోలు చేసిన తన తల్లి అమృతా సింగ్ ను సారా ఎలా తిట్టిందో విక్కీ వెల్లడించాడు.మనీ మ్యానేజ్ మెంట్ విషయంలో కచ్చితత్వం చాలా అవసరం. పొదుపు లేని చోట అప్పుల కుప్ప పోగవుతుంది. కోట్లాది ఆస్తులు ఉన్నా కానీ వాటిని కరగదీయడం ఏమంత కష్టం కాదు. అలా ఆస్తులు పోగొట్టుకున్న నటీనటులు ఎందరో ఉన్నారని సినీ హిస్టరీ పుస్తకాల్లో చదివి తెలుసుకున్నాం.

# ఏజెంట్ సెటిల్మెంట్లో సూరి ట్విస్ట్




అక్కినేని అఖిల్ హీరోగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రమే 'ఏజెంట్'. స్పై యాక్షన్ థ్రిల్లర్గా రూపొందిన ఈ సినిమాపై ఆరంభం నుంచే అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. కానీ రిలీజ్ అయిన తర్వాత వాటిని అందుకోవడంలో ఈ చిత్రం విఫలం అయింది. ఫలితంగా పూర్ రెస్పాన్స్తోనే రన్ను ముగించింది. దీంతో డిస్ట్రిబ్యూటర్లకు భారీ నష్టాలు మిగిలాయి.'ఏజెంట్' మూవీ డిజాస్టర్గా మిగలడంతో నిర్మాతలకు దాదాపు రూ. 23 కోట్లు వరకూ నష్టాలు మిగిలినట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమా హక్కులు మొత్తాన్ని తీసుకున్న గాయత్రి ఫిల్మ్స్ సంస్థకు కూడా ఏకంగా రూ. 25 కోట్లు మేర నష్టాలు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. దీంతో ఈ సంస్థ కొంతలో కొంతైన నష్టం పూడ్చుకునేందుకు సెటిల్మెంట్ కోసం ప్రయత్నాలు సాగిస్తోంది.గాయత్రి ఫిల్మ్స్ సంస్థ తమకు వచ్చిన రూ. 25 కోట్ల నష్టంలో కనీసం రూ. 15 కోట్లు అయినా పరిహారంగా కావాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అయితే నిర్మాతలకు కూడా భారీ నష్టాలు రావడం వల్ల వాళ్లు ఏమీ చేయలని పరిస్థితులో ఉన్నట్లు స్పష్టం చేశారట. దీంతో గాయత్రి సంస్థ దర్శకుడు నిర్మాణ భాగస్వామిగా ఉన్న సురేందర్ రెడ్డిని ఆశ్రయించినట్టు తాజాగా తెలిసింది.'ఏజెంట్' సెటిల్మెంట్ కోసం గాయత్రి సంస్థ తాజాగా సినిమా దర్శకుడు నిర్మాతల్లో ఒకరైన సురేందర్ రెడ్డితో సంప్రదింపులు జరిపిందని సమాచారం. కానీ ఆయన కూడా దీనిపై తాను ఏమీ చేయలేనని చెప్పాడట. అంతేకాదు 'నిర్మాతల నుంచి నాకు రూ. 12 కోట్ల రెమ్యూనరేషన్ రావాలి. కానీ ఇప్పటి వరకూ కేవలం రూ. 6 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన మొత్తాన్ని మీరే రికవరీ చేసి సెటిల్ చేసుకోండి' అని గాయత్రి సంస్థ వాళ్లకు చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.తమకు జరిగిన నష్టంపై గాయత్రి సంస్థ కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు కూడా తాజాగా ఓ న్యూస్ వైరల్ అవుతోంది. చిత్ర యూనిట్ నుంచి నష్ట పరిహారం అందని పక్షంలో వాళ్లు ఫిలిం చాంబర్లో కంప్లైట్ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ పరిస్థితి చూస్తుంటే మరో 'లైగర్' వివాదం చెలరేగే అవకాశం కనిపిస్తోంది.

# దళపతి లియో రైట్స్.. అన్ని కోట్లు?

ఇళయదళపతి విజయ్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో లియో మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ మూవీ ఉండబోతోంది. ఈ సినిమాలో త్రిష ప్రియా ఆనంద్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నారు.సంజయ్ దత్ ఈ మూవీలో విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ 2 తర్వాత సంజయ్ దత్ సౌత్ లో చేస్తోన్న మూవీ ఇదే కావడం విశేషం. ఇదిలా ఉంటే విజయ్ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ మూవీగా ఈ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అలాగే లోకేష్ యూనివర్స్ చిత్రాలలో భాగంగానే దీనిని కూడా ఆవిష్కరిస్తున్నారు.ఇక తమిళనాట లియో మూవీ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టౌన్ గా ఉంది. దీనికి కారణం ఈ సినిమాపై జరుగుతున్న బిజినెస్ అని చెప్పాలి. లియో మూవీపై 400 కోట్ల వరకు వ్యాపారం జరిగే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఇక తాజాగా ఈ మూవీ ఓవర్సీస్ రైట్స్ ని ప్రముఖ డిస్టిబ్యూషన్ కంపెనీ పార్స్ ఫిలిమ్స్ సొంతం చేసుకుంది.ఇక ఓవర్సీస్ రైట్స్ కోసం ఏకంగా 60 కోట్లతో డీల్ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. తమిళ్ ఇండస్ట్రీలో ఇది అతిపెద్ద డీల్ అని చెప్పొచ్చు. బ్రేక్ ఎవెన్ ని యూఎస్ లో లియో మూవీ అందుకోవాలంటే ఏకంగా 17 మిలియన్ డాలర్స్ ని కలెక్ట్ చేయాల్సి ఉంటుంది. ఇళయదళపతి విజయ్ రేంజ్ కి కచ్చితంగా ఆ కలెక్షన్స్ ని పది రోజుల్లోనే సాధించే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు.ఇక ఫెయిల్యూర్ లేకుండా వరుస బ్లాక్ బస్టర్ తో లోకేష్ కనగరాజ్ కోలీవుడ్ లో దూసుకుపోతున్నాడు. అతని సినిమాలు కేవలం తమిళంలోనే కాకుండా తెలుగులో మంచి హిట్ టాక్ సొంతం చేసుకొని రికార్డు స్థాయిలో కలెక్షన్స్ ని రాబడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓవర్సీస్ రైట్స్ కోసం డిస్టిబ్యూషన్ కంపెనీ పెద్ద మొత్తం పెట్టినట్లు తెలుస్తోంది.



# మొత్తానికి ఓ హిట్టొచ్చింది



బాలీవుడ్ సినిమాలలో ఈ మధ్యకాలంలో పాశ్చాత్య పోకడలు పెరిగిపోతున్నాయి. వందల కోట్ల బడ్జెట్ తో సినిమాలు చేస్తోన్న హాలీవుడ్ ఇనిస్పిరేషన్ తో సినిమాలు చేయడానికి ట్రై చేస్తూ బోర్లా పడుతున్నారు. అలాగే హీరోయిన్స్ తో కేవలం బికినీలు స్విమ్ సూట్ లు వేయిస్తూ బిగ్ స్క్రీన్ పై అస్సలు అవసరం లేని పత్యాన్ని చూపిస్తూ ప్రేక్షకులని విసిగిస్తున్నారు.దీంతో ఈ మధ్య హిందీ ఇండస్ట్రీకి ఎక్కువ ఫ్లాప్ లు వస్తున్నాయి. అదే సమయంలో దేశీ కంటెంట్ తో వస్తోన్న సౌత్ సినిమాలకి నార్త్ ఇండియాలో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పుడిప్పుడే బాలీవుడ్ మేకర్స్ కూడా అర్ధం చేసుకుంటున్నారు. అందుకే మళ్ళీ విదేశీ మోజు నుంచి దేశీ స్టైల్ కథలపైన శ్రద్ధ పెడుతున్నారు.అలా ఇండియన్ కల్చర్ ఆధ్యాత్మిక కోణం నుంచి వచ్చిన బ్రహ్మాస్త్ర సినిమా బాలీవుడ్ కి చాలా కాలం తర్వాత ఊపిరి పోసింది. పఠాన్ లో కూడా ఇండియన్ రా ఏజెంట్ గా షారుఖ్ ఖాన్ నటించడం యాక్సప్ట్ చేశారు.ఇండియన్ స్పై థ్రిల్లర్ కథలకి ఫుల్ డిమాండ్ ఉంటుందని పఠాన్ ప్రూవ్ చేసింది. ఇప్పుడు స్వచ్ఛమైన దేశీ ఫ్యామిలీ డ్రామాతో వచ్చిన చిన్న సినిమా బాలీవుడ్ లో ప్రభంజనం సృష్టిస్తోంది.జరా హట్కే జర బచ్ కే అనే మూవీ తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. విక్కీ కౌశల్ సారా అలీఖాన్ ఈ మూవీలో జోడీగా నటించారు. ఈ సినిమా కంటెంట్ పరంగా చూసుకుంటే ఉమ్మడి కుటుంబంలో ఉన్న భార్యాభర్తలు వేరు కాపురం పెట్టాలని ట్రై చేస్తారు. దానికోసం ఒక గవర్నమెంట్ స్కీమ్ యూజ్ చేసుకోవడానికి విడాకులు తీసుకుంటున్నట్లు నాటకం ఆడుతారు.దీంతో వారి లైఫ్ లో ఎలాంటి సిచువేషన్స్ ఎదురయ్యాయి. ఫ్యామిలీ పరంగా ఎదురైనా సవాళ్ళు వంటి వాటిని కంప్లీట్ గా ఫన్ బేస్డ్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ఫ్యామిలీ కామెడీ డ్రామాతో తెరకెక్కిన సినిమా కావడంతో దీనికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. రెండు రోజుల్లో ఈ సినిమా ఏకంగా 12.7 కోట్ల షేర్ రాబట్టడం విశేషం.ఈ మూవీకి ఒక టికెట్ కొంటె ఇకోటి ఫ్రీ అనే ఆప్షన్ తీసుకొచ్చారు. దీంతో థియేటర్స్ కి విపరీతంగా ఆడియన్స్ తరలి వస్తున్నారు.

# పవన్.. నిర్మాతలకు మరో డేంజర్ బెల్?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చేతిలో ప్రస్తుతం షూటింగ్ దశలోనే మూడు సినిమాలు ఉన్నాయి. సుజిత్ దర్శకత్వంలో ఓజీ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. గ్యాప్ లేకుండా ఈ మూవీ ఫినిష్ చేసే పనిలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. అలాగే హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ మూవీ ఇప్పటి వరకు రెండు షెడ్యూల్స్ మాత్రమే కంప్లీట్ అయ్యింది.ఇక క్రిష్ దర్శకత్వంలో ఏఎం రత్నం నిర్మిస్తోన్న హరిహర వీరమల్లు మూవీ షూటింగ్ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. 35 రోజుల షెడ్యూల్ ఇంకా పెండింగ్ ఉందని గతంలో ఏఎం రత్నం చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ ఆ మూవీకి ఇంకా డేట్స్ కేటాయించలేదు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ నెక్ట్ షెడ్యూల్ పై కూడా ఎలాంటి క్లారిటీ లేదు.అయితే పవన్ కళ్యాణ్ సడెన్ గా వారాహి యాత్రని ఎనౌన్స్ చేశారు. ఏపీ రాజకీయాలలో రానున్న ఎన్నికలే లక్ష్యంగా జూన్ 14 నుంచి ఉభయగోదావరి జిల్లాలలో వారాహియాత్రని నిర్వహించబోతున్నారు. ఈ యాత్ర మొదలైంది మరల రాజకీయంగా పవన్ కళ్యాణ్ బిజీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో జనవరిలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.ఏపీలో కూడా ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అందుకు తగ్గట్లుగానే సన్నద్ధం అవుతున్నాయి. డిసెంబర్ ఎన్నికలు వస్తే మాత్రం పవన్ కళ్యాణ్ ఇంకా సినిమాలకి టైం కేటాయించే ఛాన్స్ రాకపోవచ్చు. అదే జరిగితే ఇప్పుడు అతనితో మూవీస్ స్టార్ట్ చేసిన నిర్మాతలు అందరూ మధ్యలో పడిపోతారు.పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఇప్పుడు టాలీవుడ్ లో అతనితో సినిమాలు చేస్తోన్న డివివి దానయ్య మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఏఎంరత్నం ని టెన్షన్ పెడుతున్నాయి. ఓజీ షూటింగ్ ని ఫినిష్ చేసే అవకాశం ఉన్నా కూడా ఉస్తాద్ భగత్ సింగ్ హరిహర వీరమల్లు సినిమాలకి మాత్రం ఇబ్బందులు తప్పకపోవచ్చని అంచనా వేస్తున్నారు.

# మహిళ రెజ్లర్ల క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజు భూషణ్ చరణ్ సింగ్ పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. - ఐద్వా డిమాండ్



కర్నూలు, జూన్ 5విభారె న్యూస్ :అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మహిళా రెజ్లర్ల క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజు భూషణ్ చరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె .అరుణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సంఘం(ఐద్వా) సీనియర్ నాయకురాలు పి . నిర్మల,జిల్లా కార్యదర్శి ఎన్ .అలివేలమ్మ మాట్లాడుతూ దేశంలో రెజ్లింగ్ క్రీడలో ఒలింపిక్ మెడల్స్ సంపాదించి దేశ ప్రతిష్టను,దేశంలోనూ విదేశాలలోనూ సత్తా చాటి దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన మహిళ రెజ్లర్ల్లు తమ మీద లైంగిక దాడులకు గురి చేస్తూ అవమానపరుస్తున్న రెజ్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు,బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్ మీద అత్యాచార కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని గత 40 రోజులుగా మహిళా రెజ్లర్లు ఢిల్లీ నడిబొడ్డున వారు ఆందోళనకు కూర్చుంటే ప్రధాని , కేంద్రమంత్రులు వారి సమస్య గురించి పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం అని వాళ్ళు వాపోయారు. ఈ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నరేంద్ర మోడీ చెప్పిన బేటి బచావో బేటి పడావో అనే నినాదం కేవలం నోటి మాట వరకే పరిమితమైందని ఆచరణలో అమలు చేయడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు. 40 రోజులు అవుతున్న లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ దర్జాగా బయట తిరుగుతున్నారని, పోలీసులు అతనిని అరెస్టు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు అంటే ఈ దేశంలో చట్టం ఎలా పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవాలని,దేశంలో న్యాయ వ్యవస్థ ఒక్కటే అయినా బిజెపి దాన్ని రెండు విధాలుగా అమలు చేస్తున్నది.సాధారణ ప్రజలకు ఒక విధమైన న్యాయం.బిజెపి ఎంపీ , ఎమ్మెల్యే లు ఎవరు తప్పులు చేసినా ఎలాంటి కేసులు పెట్టకుండా వారికి ఇంకో విధమైన న్యాయం చేస్తుందని వారు విమర్శించారు.బీజేపీ దుర్మార్గుల పరిపాలన ఎలా ఉందో ప్రజలందరూ గమనించాలని వారు తెలిపారు.తక్షణమే మోడీ ప్రభుత్వం రెజ్లర్ల ఆందోళనకు స్పందించి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి తక్షణమే రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా న్యూ సిటీ అధ్యక్షులు జి .ధనలక్ష్మి,ఓల్డ్ సిటీ అధ్యక్ష,కార్యదర్శులు బి . పద్మ,డి .రషీదా,జిల్లా నాయకురాలు కేవిఎస్ కేవిఎస్ .పద్మ, పివిఎస్ సుజాత, ఎస్ .శ్యామల, అమీనా,నగర నాయకురాలు షబానా, రుద్రమ్మ,కృష్ణవేణి ఖమ్రూన్ బి, అనసూయ,బాలలక్ష్మి, రేవతి,కుమారి బద్రున్నిసా,పర్వీన్,లక్ష్మి, రేణుక,సరితా,లక్ష్మీదేవి× తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ మౌర్య ను కలిసిన కర్నూల్ జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ లింగన్న,



ఎమ్మిగనూరు జూన్ 5 విభారె న్యూస్.కర్నూలు సునయన ఆడిటోరియంలో బడి బయట పిల్లలు బడిలో ఉండాలని కర్నూలు జిల్లా పరిరక్షణ వేదిక కన్వీనర్ లింగన్న జాయింట్ కలెక్టర్ ఎన్ మౌర్యను కలిసి కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్ కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలని కన్వీనర్ కోరారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ లింగన్న జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు ఉందని వారు చదువుకునేలా ఆయా మండలాలలో ఖాళీలు ఉన్నచోట కస్తూర్బా గాంధీ పాఠశాలలో వసతి కల్పించే లాగా సహాయ సహకారాలు అందించాలని కన్వీనర్ అన్నారు అదేవిధంగా పేద విద్యార్థులు కోసం సీట్లు వచ్చేంతవరకు పోరాడుతానని తమ వంతు నాకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ ను కన్వీనర్ కోరారు ఈ కార్యక్రమంలో ఇంద్రం పల్లి శ్రీనివాసులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఉద్యమాన్ని జయప్రదం చేయాలి.

కర్నూలు జూన్ 5 విభారె న్యూస్.విద్యా, ఉద్యోగ, ఉపాధ్యాయ రంగంలో వున్న సమస్య ల పై రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు 6 దశల ఉద్యమాన్ని ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్, ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు,ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్ యాదవ్,జిల్లా చైర్మన్ యస్.గోకారీ, జిల్లా సెక్రటరీ జనరల్ జి.తిమ్మప్ప లు కోరారు. ఈరోజు స్థానిక ఎస్ టి యు సలాం ఖాన్ భవనం లో ఉదయం 10 గంటలకు ఫ్యాప్టో జిల్లా కార్యవర్గం సమావేశం జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 5 నుండి సెప్టెంబర్ 1 వరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. తదనంతరం స్పందన కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి యన్.మౌర్య కి విద్యా,ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల సమస్య ల పై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్థిక కార్యదర్శి సేవాలాల్ నాయక్ ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి టి కె జనార్ధన్, ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు రంగన్న, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు, ఎస్ టి యు నుండీ ముదాసిర అహ్మద్, జి నాగరాజు, డిటిఎఫ్ నుండి గోపాల్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి.




ఎమ్మిగనూరు జూన్ 5 విభారె న్యూస్.ప్రపంచవ్యాప్తంగా జనాభాతో పాటు కాలుష్యం పెరుగుతూనే ఉంది. దీంతో పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవమైన జూన్ 5న ఎమ్మినూర్ పురపాలక సంఘం చర్యలు చేపడుతోంది.అందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు ప్లాస్టిక్ నియంత్రణ పై దృష్టి పెట్టింది.ఈ కార్యక్రమంను పురస్కరించుకొని ఎమ్మిగనూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె. ఎస్.రఘు వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్,మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో లక్ష మొక్కలను నాటే కార్యక్రమమును సంకల్పించామని అందుకు కావలసినటువంటి ప్రణాళికను సంసిద్ధత చేసుకున్నామని వారు తెలుపుతూ మారుతున్న మానవుని జీవనశైలిలో పర్యావరణ పరిరక్షణ, మొక్కల ప్రాముఖ్యత గురించి ,వారు వివరించారు మొక్కల వలన మనకు అనేక లాభాలు కలిగి ఉన్నాయని మొక్క గాలిని ఇస్తుంది, నీడనిస్తుంది, ఆహారాన్నిస్తుంది, ఆర్థిక సమృద్ధిని చేకూరుస్తుంది, ఇంధనాన్ని సమకూరుస్తుంది, మనం తినే ఆహారాన్ని, గుడ్డలనీ స్తుంది ఇలా అనేక లాభాలు ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి జీవవైవిధ్యంలో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా వ్యవహరించాలని వారు తెలియజేస్తూ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, డి ఈ ఈ మనోహర్ రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు మరియు సత్యన్న, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ భవన్ స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపండి.

### దళిత సంఘ నేతలు.



ఎమ్మిగనూరు జూన్ 5 విభారె న్యూస్.డా.బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణం కై కేటాయించిన ఎమ్మిగనూరు గ్రామ సర్వే నంబర్లు 251/1,251/3 పైకిలో గల విస్తీర్ణం: 1.60 ఎకరముల భూమిని సర్వేయర్ తో సర్వే చేయించి భూమి సరిహద్దులు చూపించి, చుట్టూ కంచె వేయించి భవిష్యత్తులో అన్యాక్రాంతమునకు గురికాకుండా స్థలాన్ని పరిరక్షించాలని దళిత ప్రజా సంఘాలనేతలు డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏ.సి.దేవదానం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజు డిమాండ్ చేశారు .సోమవారం ఎమ్మిగనూరు మండల తహసిల్దార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు మండల తహసిల్దార్ స్పందిస్తూసర్వేయర్ ను పంపి సర్వే చేసి సరిహద్దులు చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు (జూపూడి వర్గం) తాలూకా ప్రధాన కార్యదర్శి కె.యం.ఉసే నప్ప, దళిత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని, ఏఐఎఫ్ టుయు నాయకులు డి. సంజీవ్, కెవిపిఎస్ నాయకులు సుమా ల అంతోని,గుంటెప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోవెల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ వేడుకలు




### బైర్లూటి చెంచుగూడెంలో కార్యక్రమాన్ని నిర్వహించిన కోవెల సంస్థ నిర్వాహకులు



ఆత్మకూరు జూన్ 5 రైతుసాధికార సంస్థ మరియు రైన్ ఫారెస్ట్ అల్లీయన్స్ వారి సహకారం తో కోవెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను బైర్లూటి చెంచుగూడెం నిర్వహించడం జరిగింది ముందుగా చెంచుగూడెం లో గిరిజన మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిరోదించడం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కోవెల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే.గాలి, నీరు కాపాడుకోవచ్చు అని అన్నారు మరియు భూమి ఎలా పరిరక్షించుకోవాలి అనే వీడియో ద్వారా రైన్ ఫారెస్ట్ అల్లీయన్స్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ వినూత్న తమ సందేశాన్ని తెలపడం జరిగింది. ప్లాస్టిక్ పర్యావరణం పై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చెంచు గిరిజన మహిళలతో చేపట్టారు ఈ కార్యక్రమం లో వివిధ చెంచు గూడెలకు సంబందించిన గిరిజన రైతులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, కోవెల్ సిబ్బంది, ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ , వీఆర్వో సంస్థ సి సి ఎన్ . శివ నాయక్, నరేంద్ర ఎఫ్ పి ఓ మేనేజర్ గురువయ్య తదితరులు పాల్గొన్నారు

## చట్టపరంగా విచారించి న్యాయం చేస్తాం - జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

: సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ జి. కృష్ణకాంత్



కర్నూల్ ప్రతినిధి జూన్ 5 విభారే న్యూస్:స్పందన అర్జీలను చట్టపరంగా విచారించి న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.కృష్ణకాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ స్పందనలోప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన స్పందించి పరిష్కరించాలనిపోలీసు అధికారులను ఆదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటినిపరిశీలించి చట్ట ప్రకారం విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. స్పందన వినతులపై సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఏపీ కోర్సు పేరుతో సాఫ్ట్ వేర్ ఉద్యోగంఇప్పిస్తానని మోసం చేశారని కర్నూలు వడ్డేగేరికి చెందిన అసిఫ్, కారు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు చాణక్యపురి కాలనీకి చెందిన పార్వతి, బ్యాంకు రుణాలు ఇప్పిస్తానని మోసం చేశారని కర్నూలు షరీఫ్ నగర్ కు చెందిన సాదీక్ లు ఫిర్యాదు చేశారు. వీటితో పాటు వివిధ సమస్యలపై స్పందనకు మొత్తం 105దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ యుగంధర్ బాబు, లీగల్ అడ్వయిజర్ మల్లికార్జున రావు, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## "పచ్చదనం - చల్లదనం" మహా యజ్ఞంలో పాల్గొనండి.

- సేవ్ ఎర్త్ ఆర్గనైజర్ కేఎం నాగేంద్ర కుమార్ పిలుపు.



ఎమ్మిగనూరు జూన్ 5 విభారె న్యూస్.రానున్న రోజులలో ఉష్ణోగ్రతలు పెరిగి ముందు ముందు భూమి మరింత వేడెక్కుతుంది.కావున మన కోసం,మన పిల్లల భవిష్యత్తు కోసం మనమంతా మొక్కలు నాటే మహాయజ్ఞంలో పాల్గొని మన పుట్టినరోజు, మన పిల్లల పుట్టినరోజు, సినీ అభిమాన హీరోల పుట్టినరోజుల సందర్భంగా మొక్కలు నాటి ప్రకృతిని పచ్చగా ఉంచి భూమిని చల్లగా ఉంచుదాం.. "" పచ్చదనం - చల్లదనం."""

కార్యక్రమంలో అందరూ పాల్గొని మొక్కలు నాటి భూమిని కాపాడుకుందాం...

## విజయవంతమైన వైద్య శిబిరం.



ఎమ్మిగనూరు జూన్ 5 విభారె న్యూస్.పట్టణంలోని శ్రీ మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా నిర్వహించిన న్యూరోపతి టెస్ట్, బీఎండీ టెస్ట్ పరీక్షల వైద్యశిబిరం విజయవంతం అయ్యింది. ఆర్థో వైద్యులు సి. మల్లికార్జున రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎముకలు, నరాల వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, ఆపిల్ ల్యాబ్ అధినేత భీరప్ప, ఫిజియో థెరపిస్ట్ శ్రీదేవి, హాస్పిటల్ సిబ్బంది రాఘవ, వినోద్, యువరాజ్, లత, రజిత, మేరీ, సరోజ, దీవెన, మౌనిక పాల్గొన్నారు.

## పేరుపాలెం బీచ్ లో స్వచ్ఛ భారత్

నరసాపురం ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి ,, ఎస్పీ రవి ప్రకాష్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. వివిధ శాఖల సిబ్బందితో కలిసి బీచ్ లో సుమారు ఐదు కిలోమీటర్ల మేర చెత్తాచెదారాన్ని క్లీన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించగలమన్నారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190